www.vaarthavedhikasurya.com

RNI: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 9 | శుక్రవారం | 13, జూన్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥










## అహ్మదాబాద్‌లో..

# ఘోర విమాన ప్రమాదం

### టేకాఫ్ అయిన కాసేపటికే కుప్పకూలిన ఎయిరిండియా విమానం - 241 మంది దుర్మరణం

- 169 మంది భారతీయులు
- 53 మంది బ్రిటన్ పౌరులు
- 7 పోర్చుగిస్, ఒకరు కెనడియన్
- 12 మంది విమాన సిబ్బంది
- మృతుల్లో మాజీ సిఎం విజయ్ రూపానీ
- ఘటనపై ఆరా తీసిన హోంమంత్రి అమిత్ షా



**గాంధీనగర్,జూన్12(వార్త వేదిక సూర్య):** మహా ఘోరం జరిగింది. గుజరాత్‌లో ఘోర విమానప్రమాదం చోటుచేసుకుంది. ఇందులో దాదాపు 242మంది మృత్యువాత పడ్డారు. మృతుల్లో మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అహ్మదాబాద్‌లో గురువారం మధ్యాహ్నం ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. మేఘానిలో ఎయిర్ఇండియా విమానం కూలిపోయింది. సివిల్ ఆస్పత్రి సమీపంలో విమానం చెట్టును ఢీకొట్టిన అనంతరం జనావాసాలపై కూలింది. టేకాఫ్ అయిన వెంటనే విమానం కూలి పోయింది. 242 మంది ప్రయాణికులతో ఎయిర్ ఇండియా బోయింగ్ 7878 అనే విమానం అహ్మదాబాద్ నుంచి లండన్ కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. విమానంలో ఉన్న 242 మృతి చెంది ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు ఎయిర్ ఇండియా కూడా ఎక్స్ వేదికగా ప్రమాదాన్ని ధ్రువీకరించింది. విమానంలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్, ఏడుగురు పోర్చుగీస్ జాతీయులతో పాటు ఒక కెనడా వాసి ఉన్నట్లు వెల్లడించింది. ఇందులో గుజరాత్ మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నారు. అంబులెన్స్‌లు, ఫైరింజిన్లు ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి.క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. బిఎస్ఎఫ్ సిబ్బంది సిబ్బంది సహాయకచర్యల్లో పాల్గొన్నారు. పరిసరప్రాంతాల్లో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. 2కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

మిగతా 2లో..



## విమాన దుర్ఘటన
# మహా విషాదం

- ఘటనా స్థలిని పరిశీలించిన రామ్మోహన్, అమిత్ షా
- దుర్ఘటనపై సమగ్ర దర్యాప్తు
- కుట్ర కోణం ఉంటే ఎవ్వరినీ వదలం
- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**అహ్మదాబాద్,జూన్ 12(వార్త వేదిక సూర్య):** అహ్మదాబాద్ విమాన ప్రమాదం ఘటన మహావిషాద మని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె రామ్మో హన్ నాయుడు పేర్కొన్నారు.

మిగతా 2లో..



## మృతుల కుటుంబాలకు
# కోటి పరిహారం

- మెడికల్ కాలేజీ హాస్టల్ భవన పునర్నిర్మాణం
- ప్రమాదంలో రమేశ్ అనే వ్యక్తి మృత్యుంజయుడు
- టాటా గ్రూప్ సంస్థ ప్రకటన విడుదల

**అహ్మదాబాద్,జూన్ 12(వార్త వేదిక సూర్య):** అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనపై టాటా గ్రూప్ స్పందించింది. ఈ విమాన ప్రమాద మృతుల కుటుంబాలకు టాటా గ్రూప్ ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ఆ యా కుటుంబాలకు రూ. కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తామని వెల్లడించింది.ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రుల వైద్య ఖర్చులన్నీ భరిస్తామని టాటా గ్రూప్ సంస్థ

మిగతా 2లో..





## ఆర్థిక భద్రతలో
# సిఎలదే కీలక పాత్ర

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్,జూన్12(వార్త వేదిక సూర్య):** దేశ ఆర్థిక ఆరోగ్య భద్రతను చార్టెడ్ అకౌంట్లు సమర్థంగా నిర్వహిస్తున్నారని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు చెప్పారు. జాతీయ స్థాయి సిఎ విద్యార్థుల సదస్సులో భాగంగా ముఖ్యోపన్యాసం ఇచ్చారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో భట్టి కీలక వ్యాఖ్యలు చేశారు. సిఎ అంటే కేవలం ఉద్యోగం మాత్రమే కాదు, ఇది జాతి నిర్మాణంలో భాగ స్వామ్యం అన్నారు. మీ నిజాయితీయే మీ అత్యంత విలువైన ఆస్తి. టెక్నాలజీ,

మిగతా 2లో..

## తెలంగాణలో భారీగా
# ఐఏఎస్‌ల బదిలీ

- 36మందిని బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు
- పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా ఎన్.శ్రీధర్
- ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా నవీన్ మిట్టల్
- హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గా హరిచందన దాసరి




**హైదరాబాద్,జూన్ 12(వార్త వేదిక సూర్య):** తెలంగాణ ప్రభుత్వం భారీగా ఐఏఎస్‌లను బదిలీ చేసింది. 36 మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ గురువారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా ఎన్ శ్రీధర్‌ను నియమించింది. గనుల శాఖ ముఖ్య కార్యదర్శిగా ఆయనకు అదనపు బాధ్యతలు కట్టబెట్టింది. ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా నవీన్ మిట్టల్‌ను బదిలీ చేసింది. ఇక ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శిగా జ్యోతి బుద్ధ ప్రకాష్‌ను నియమించింది. ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా శశాంక్ గోయల్‌ను బదిలీ చేసింది. రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శిగా లోకేష్ కుమార్‌ను నియమించింది. ఆయనకు చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సీసీఎల్ఏ) చీఫ్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించింది. హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గా హరిచందన దాసరిని నియమించింది. తెలంగాణ ఆయిల్‌ఫెడ్ ఎండీగా జె.శంకరయ్యను

మిగతా 2లో..

## కెసిఆర్, కిషన్ రెడ్డి
# ఎప్పటికీ ఒక్కటి కాదు

- బిజెపి,రేవంత్ రెడ్డి మాత్రమే ఒక్కటే
- మోడీ ప్రాపకం కోసం రేవంత్ తంటాలు
- ఢిల్లీలో రాహుల్ అపాయింట్‌మెంట్ కోసం పడిగాపులు
- మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శలు



**హైదరాబాద్,జూన్ 12(వార్త వేదిక సూర్య):** గల్లీలో గలీజ్ దందాలు చేస్తూ ఢిల్లీలో గులాం గిరి చేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తీరు ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో వేముల ప్రశాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో చిట్ చాట్ చేశారు. మంత్రుల శాఖల కేటాయింపు కోసం, కాంగ్రెస్ పార్టీ అధినేతల అపాయింట్‌మెంట్ కోసం రెండు రోజులు ఢిల్లీలో పడిగాపులు కాసి అపాయింట్‌మెంట్ దొరకని ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నాడు. కేసీఆర్, కిషన్ రెడ్డి ఒక్కటే అని రేవంత్ రెడ్డి అన్న మాట అబద్ధం, అవాస్తవం. రేవంత్ రెడ్డి బీజేపీ ఒక్కటి అన్నది వాస్తవం. రేవంత్ రెడ్డి ,బీజేపీ దోస్తాన్ చాలా సార్లు బయట పడింది. లోక్‌సభ ఎన్నికల్లో బలహీన అభ్యర్థులను పెట్టి బీజేపీ

మిగతా 2లో..

# ఆదిలాబాద్ జిల్లాలో పిడుగుపాటు

- వేర్వేరు ప్రాంతాల్లో ఆరుగురు మృత్యువాత



**ఆదిలాబాద్,జూన్12(వార్త వేదిక సూర్య):** ఆదిలాబాద్ జిల్లాలో పిడుగుపాటు ఆరుగురు రైతలను బలితీసుకుంది. వేర్పవేరు ప్రాంతాలో పిడుగపాటు కారణంగా మొత్తం ఆరుగురు మృతి చెందారు. విత్తనాలు వేయడానికి వెళ్లిన సమయంలో పిడుగు పడడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. అకాల వర్షం ఆరుగురు రైతులను పొట్టనబెట్టుకుంది. రెండు రోజులుగా అడపాదడపా కురిసిన వర్షాలతో విత్తనాలు వేసేందుకు సిద్ధమైన రైతుల కుటుంబాల్లో విషాదం నింపింది. ఏజెన్సీలోని గాదిగూడ మండలం పిప్పిరిలో 14 మంది రైతులు వ్యవసాయ కూలీలతో కలిసి మొక్కజొన్న విత్తులు వేసే క్రమంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం వచ్చింది. వర్షం నుంచి రక్షణ కోసం పొలంలోనే ఉన్న కర్రలతో ఏర్పాటు చేసిన గుడిసెలోకి అందరు వెళ్లారు. అదే సమయంలో గుడిసెపై పిడుగు పడింది.

మిగతా 2లో..

## ఢిల్లీని ఠారెత్తిస్తున్న ఎండలు

- 52 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వెల్లడి



**ఢిల్లీ, జూన్12(వార్త వేదిక సూర్య):** దేశంలోకి రుతుపవనాలు ప్రవేశించి చాలా రోజులైంది. అలాగే జూన్ మాసం కూడా సగం రోజులైపోతుంది. కానీ ఉష్ణోగ్రతల్లో మాత్రం మార్పు రాలేదు. కొన్ని రాష్ట్రాల్లో వర్షాలు దంచి కొడుతుంటే.. ఇంకొన్ని రాష్ట్రాల్లో ఎండలు ఠారెత్తిస్తున్నాయి.

మిగతా 2లో..

# మోగిన బడిగంటలు

- ముగిసిన వేసవి సెలవులు
- తెరుచుకున్న స్కూళ్లు



**హైదరాబాద్,జూన్12(వార్త వేదిక సూర్య):** బడి గంటలు మోగాయి. ఎండలు తగ్గకున్నా వాతావరణం మాత్రం చల్లబడింది. జూన్ 12 కావడంతో స్కూళ్లు తెరుచుకున్నాయి. వేసవి సెలవులు ముగియడంతో కొత్త అందాలు సంతరించుకొన్నాయి. తెలుగు రాష్ట్రాల్లోపాఠశాలలు పునఃప్రారంభమ య్యాయి. వేసవి సెలవుల అనంతరం గురువారం నుంచి తెరుచుకున్నాయి. చిన్నారుల రాకతో ఏపీ, తెలంగాణల్లోని విద్యాసంస్థల వద్ద సందడి వాతా వరణం నెలకొంది. ఏపీ ప్రభుత్వం నేటి నుంచే 'తల్లికి వందనం' నిధులను జమచేయనుంది. తొలిరోజునే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేయనున్నారు. నెలన్నర నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ చిన్నారుల కిలకిల రావాల ఆనందహేల గలగలా

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# విమాన దుర్ఘటన మహా విషాదం

(మొదటి పేజీ తరువాయి)

మృతుల్లో చిన్నారులు సైతం ఉన్నారన్నారు. ఈ విమాన ప్రమాద ఘటన తెలిసిన వెంటనే గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అహ్మదాబాద్ చేరుకున్నారు. అనంతరం విమాన ప్రమాద ఘనట చోటు చేసుకున్న ప్రదేశానికి ఆయన చేరుకుని.. ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. విమాన ప్రమాద ఘటన తీరును ఉన్నతాధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయిలో పరిశీలన కోసమే తాను అహ్మదాబాద్ వచ్చినట్లు తెలిపారు. ఈ విమాన ప్రమాద ఘటన దురదృష్టకరమని ఆయన అభివర్ణించారు. అన్ని విభాగాల సమన్వయంతో సహాయక చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ ప్రమాద ఘటనపై పూర్తి స్థాయిలో నిష్పాక్షికమైన సమగ్ర దర్యాప్తు చేస్తామని స్పష్టం చేశారు. విమాన ప్రమాదం ఎందుకు జరిగిందో దర్యాప్తు చేస్తామన్నారు. విమాన ప్రమాద బాధ్యులను ఉపేక్షించమని కేంద్రం మంత్రి రామ్మోహన్ నాయుడు ఈ సందర్భంగా ప్రకటించారు. మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అయితే మృతుల సంఖ్యలను కనుగోనవలసి ఉందిని ఉందన్నారు. ఈ విమాన ప్రమాదంలో మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా ఉన్నారని తెలిసి చాలా బాధగా ఉందని తెలిపారు. ఈ విమానంలో ఇతర దేశాలకు చెందిన జాతీయులు సైతం ఉన్నారని చెప్పారు. ఈ విషాదకరమైన, భయంకరమైన సంఘటనతో తాను పూర్తిగా షాక్ అయ్యానన్నారు. తాను ఇప్పటికీ షాక్‌లోనే ఉన్నానని తెలిపారు. ప్రధానమంత్రి మోదీ తనకు ఫోన్ చేసి సంఘటన స్థలంలో ఉండమని కోరారని వివరించారు. ఈ సమయంలో, నేను ప్రయాణీకులు, వారి కుటుంబాల గురించి మాత్రమే ఆలోచించగలనన్నారు. అనేక సంస్థలు సహాయక చర్యలలో నిమగ్నమై ఉన్నాయని గుర్తు చేశారు. బాధితులకు అన్ని రకాల సహాయం అందిస్తున్నామన్నారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరుగుతోంది. అన్ని కోణాల్లో లోతైన, నిష్పాక్షికమైన దర్యాప్తు చేస్తాం. అధికారులతో సమావేశం అనంతరం మరిన్ని వివరాలు అందిస్తాం. విమానంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ ఉన్నారు. ఈ ప్రమాదానికి బాధ్యులను ఉపేక్షించం అన్నారు. మరోవైపు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అహ్మదాబాద్ చేరుకున్నారు. ఆయన సైతం సంఘటన స్థలానికి వచ్చారు. ప్రమాద ఘటనపై ఉన్నతాధికారులతో ఆయన మాట్లాడారు. సహాయక చర్యలపై ఆరా తీశారు.

## మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా స్పష్టం చేసింది. బీజే మెడికల్ కాలేజ్ హాస్టల్ భవనాన్ని పునర్నిర్మిస్తామని వెల్లడించింది. ఈ మేరకు గురువారం టాటా గ్రూప్ ఎక్స్ వేదికగా స్పందించింది. మరోవైపు ఈ ప్రమాద ఘటన నుంచి ఒకరు ప్రాణాలతో బయటపడ్డారని అహ్మదాబాద్ నగర పోలీస్ కమిషనర్ వెల్లడించారు. 11ఏ సీటు ప్రయాణికుడు రమేశ్ బతికారన్నారు. ఈ ప్రమాదం నుంచి బయటపడిన రమేశ్ బిశ్వాస్‌కు ఆసుపత్రిలో చికిత్స జరుగుతోందని వివరించారు. ఈ ప్రమాద మృతుల సంఖ్యపై ఇప్పడే తామేమీ చెప్పలేమన్నారు. నివాస ప్రాంతంలో విమానం కూలినందున మృతుల సంఖ్య ఎక్కువే ఉండ వచ్చని అహ్మదాబాద్ నగర పోలీస్ కమిషనర్ అభిప్రాయపడ్డారు. జూన్ 12వ తేదీ మధ్యాహ్నం 1.39 గంటలకు అహ్మదాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి లండన్‌కు ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయింది. ఆ కొన్ని నిమిషాలకే ఆ విమానం కుప్పకూలింది. ఈ ఘటనలో 241 మంది మరణించారు. వీరిలో 229 మంది ప్రయాణికులు, 12 మంది విమాన సిబ్బంది ఉన్నారు. న్యూఢిల్లీ నుంచి వయా అహ్మదాబాద్ మీదగా లండన్‌కు ఈ విమానం వెళ్తోంది. మరోవైపు ఈ ఘటనపై సమగ్ర విచారణ జరుపుతామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఈ ఘటన జరిగిన వెంటనే కేంద్ర మంత్రులు అమిత్ షా, రామ్మోహన్ నాయుడులు వేర్వేరుగా అహ్మదాబాద్‌కు చేరుకుని ఉన్నతాధికారులతో పరిస్థితిని సమీక్షించారు.

## ఆదిలాబాద్ జిల్లాలో పిడుగుపాటు

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఘటనలో పెందూర్ మాదర్రావు(45), సంజ(22), మంగం భీంబాయి (40), సిడాం రాంబాయి (45) అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన 10 మందిని తొలుత ఝరి ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి ఆ తరువాత రిమ్స్ ఆసుపత్రికి తరిలించారు. జిల్లాలోని బేల మండలంలో వేర్వేరు ప్రాంతాల్లో పడిన పిడుగుపాట్లకు ఇద్దరు మహిళలు మృతిచెందారు. సాంగిడిలో పొలం పనులు చేస్తున్న నందిని (30), సోన్కాస్‌లో పత్తి విత్తనాలు వేస్తున్న సునీ(35)పై పిడుగు పడడటంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఉదయం పొలం పనులకు వెళ్లినవాళ్లు తిరిగిరాని లోకాలకు వెళ్లడంతో కుటుంబాలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నాయి. ఉట్నూర్ మండలం కుమ్మరితాండలో వ్యవసాయ పనులు చేస్తున్న ముగ్గురు రైతులు రహదారిపై వెళ్తున్న దాదాపు 15 మంది బాటసారులు.. వర్షం రావడంతో పొలంలోని పశువుల పాకలోకి వెళ్లారు. ఆ సమయంలో పిడుగుపడటంతోనే కుమ్మరితాండలోని ఒకే కుటుంబానికి చెందిన రైతులు బోకన్ ధన్‌రాజ్ (27), నిర్మల (36), టోకన్ కృష్ణబాయి (30)లకు గాయాలయ్యాయి. తాంసీ మండలం బండలానాగాపూర్లోని రామాలయంపై పిడుగు పడటంతో పైనున్న ఆలయం గోపురం స్వల్పంగా ధ్వంసమైంది.

## ఆర్థిక భద్రతలో సిఎలదే కీలక పాత్ర

(మొదటి పేజీ తరువాయి)

ఆటోమేషన్ వేగంగా మారుతున్న ఈ యుగంలో నైతికతకు కట్టుబడి ఉండే అవసరం మరింత పెరిగింది. మీరు చేసే ప్రతి పని నిజాయితీ, సమన్యాయం, బాధ్యతను ప్రతిబింబించాలని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. భవిష్యత్ తెలంగాణను ప్రపంచ పటంలో నిలపాలనే లక్ష్యంతో, రాష్ట్ర ప్రభుత్వం అనేక మెగాపథకాలపై దృష్టిసారించినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. ముఖ్యంగా, హైదరాబాద్‌ను చార్టెడ్ అకౌంట్లకు ఆర్థిక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆర్టిఫిషి యల్ ఇంటెలిజెన్స్ పార్కుల ద్వారా హైదరాబాద్‌ను గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని వివరించారు. తెలంగాణ ఈ రోజు దేశంలోని ఇతర రాష్ట్రాలతో కాదు, ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడుతోంది. రీజినల్ రింగ్ రోడ్, మూసీ రివైటలైజేషన్, ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టుల వంటి యోచనలతో తెలంగాణ అభివృద్ధిలో మైలురాళ్లుగా నిలుస్తోంది,‘ అని డిప్యూటీ సీఎం వ్యాఖ్యానించారు. ఈ సదస్సులో పాల్గొన్న విద్యార్థులకు భట్టి విక్రమార్క జ్ఞానాన్ని, నైతికతను రెండు చేతుల్లో పట్టుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. చార్టెడ్ అకౌంట్ల కృషి తెలంగాణ రైజింగ్ లో భాగస్వామ్యం కావాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా దూసుకెళ్లేలా అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు.

## తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ

(మొదటి పేజీ తరువాయి)

నియమించింది. తెలంగాణ భవన్ ముఖ్య కార్యదర్శిగా గౌరవ్ ఉప్పల్ బదిలీ చేసింది. సమాచార కమిషన్ సెక్రటరీగా భారతీ లకపతినాయక్‌ను నియమించింది. హన్మకొండ జిల్లా కలెక్టర్‌గా స్నేహ శబరీష్, నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌గా టి.వినయ్ కృష్ణారెడ్డిని బదిలీ చేసింది. రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ స్పెషల్ సెక్రటరీగా రాజీవ్‌గాంధీ హనుమంతును నియమించింది. స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌గా ఈ నవీన్ నికోలస్‌ను బదిలీ చేసింది. ఆర్ అండ్ ఆర్ కమిషనర్‌గా కె. శివకుమార్ నాయుడును నియమించింది. ఇక సాధారణ పరిపాలన శాఖ సంయుక్త కార్యదర్శిగా చిట్టెం లక్ష్మిని బదిలీ చేసింది. జి. సృజనకి మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించింది. వ్యవసాయ, సహకారశాఖ సంయుక్త కార్యదర్శిగా ఎల్. శివశంకర్‌ను నియమించింది.

## ప్రమాదంపై సిఎం రేవంత్ రెడ్డి విచారం

**హైదరాబాద్, జూన్12 (వార్త వేదిక సూర్య):** అహ్మదాబాద్ లో జరిగిన ఎయిర్ ఇండియా విమానం కూలిపోయిన దుర్ఘటనపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగినప్పుడు విమానంలో దాదాపు 200 మందికిపైగా ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారనే సమాచారం తెలియటంతో.. అందరూ సురక్షితంగా ఉండాలని ఆయన భగవంతుడిని ప్రార్థించారు. బాధితులను, వారి కుటుంబాలను ఆదుకోవడానికి వీలైనంత వేగంగా సమర్థవంతంగా సహాయక చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.





# అహ్మదాబాద్‌లో..ఘోర విమాన ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

గుజరాత్‌కు బయల్దేరారు. ప్రమాదంపై గుజరాత్ సిఎంకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఫోన్ చేసి ఆరా తీశారు. విమానంలో మాజీ సిఎం విజయ్ రూపానీ ఉన్నట్లు సమాచారం. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం లండన్ బయల్దేరిన ఫ్లయిట్ నెంబర్ ఏఐ171 విమానం కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో దానిలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు. రన్‌వే నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రమాదానికి గురైంది. మేఘాని నగర్ ఘోడాసర్ క్యాంప్ ప్రాంతంలో విమానం ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో ఆ ప్రదేశం నుంచి దట్టమైన నల్లటిపొగ అన్ని వైపులకు వ్యాపించింది. ఫ్లైట్ రాడార్ 24 ప్రకారం విమానం 625 అడుగుల ఎత్తులో ఉండగా సిగ్నల్స్ కోల్పోయింది. ఈ క్రమంలో మధ్యాహ్నం1.39 సమయంలో పూర్తిగా కిందకు దిగిపోయి చెట్టును ఢీకొన్నట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రమాదానికి గురైన విమానం వైడ్‌బాడీ బోయింగ్ 787 డ్రీమ్ లైనర్. దీనిలో 300 మంది ప్రయాణించవచ్చు. ఇది 11 ఏళ్లుగా సేవలు అందిస్తోంది. సుదూర ప్రయాణం కావడంతో విమానంలో ఇంధనం కూడా భారీగా ఉండటంతో.. ప్రమాద తీవ్రత మరింత పెరిగింది. విమాన కూలిన విషయం తెలియగానే ఫైర్ ఇంజిన్లు ఆ ప్రాంతానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా ఆ విమానంలో ఉన్నట్లు ఏబీపీ పత్రిక పేర్కొంది. ఈ ప్రమాదం విషయం తెలియడంతో కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కె.రామ్మోహన్ నాయుడు ఘటనా స్థలానికి బయల్దేరారు. కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్‌షా గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితి తెలుసుకొన్నారు. ఈ ప్రమాదంపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) స్పందించింది. విమానానికి కెప్టెన్‌గా సుమిత్ సబర్వాల్, ఫస్ట్ ఆఫీసర్‌గా క్లైవ్ కుందర్ వ్యవహరించినట్లు పేర్కొంది. సుమిత్‌కు ఎల్‌టీసీగా 8,200 గంటలు, కోపైలట్‌కు 1,100 గంటల అనుభవం ఉన్నట్లు వెల్లడించింది. ఏటీసీ నుంచి వచ్చిన సమాచారం మేరకు ఈ విమానం రన్‌వే 23 నుంచి గాల్లోకి ఎగిరినట్లు తెలిపింది. కొద్ది సేపటికే ఆ ఎయిర్ క్రాఫ్ట్ నుంచి ఏటీసీకి మేడేకాల్ (అత్యవసర కాల్) వచ్చిందని వెల్లడించింది. ఆ తర్వాత కూలిపోయినట్లు పేర్కొంది. ఈ ప్రమాదంపై సమాచారం కోసం హాట్‌లైన్ నెంబర్ 1800 5691 444 ఏర్పాటు చేసినట్లు తెలిపింది. తమ సామాజిక మాధ్యమం, ఎయిర్‌ఇండియా వెబ్‌సైట్‌లో కూడా ప్రమాద వివరాలు, అప్‌డేట్లు ఉంటాయని పేర్కొంది. ప్రమాదం జరిగిన వెంటనే తదుపరి ప్రకటన వెలువడే వరకు అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో ఫ్లైట్ ఆపరేషన్స్‌ను సస్పెండ్ చేశారు.

## ఢిల్లీని ఠారెత్తిస్తున్న ఎండలు

(మొదటి పేజీ తరువాయి)

తీవ్ర వడగాలులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా దేశ రాజధాని ఢిల్లీలో భానుడు భగభగ మండిపోతున్నాడు. ఢిల్లీలో ప్రస్తుతం 52 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. దీంతో ఢిల్లీ, పంజాబ్‌లో కేంద్ర వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. పగలు ఎండలు ఎక్కువగా ఉంటాయని.. సాయంత్రం మాత్రం ఉపశమనం లభించొచ్చని ఐఎండీ తెలిపింది. అంతేకాకుండా సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తుందని పేర్కొంది. వేడిగాలులతో జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లే అవకాశం ఉందని పేర్కొంది. చిన్న పిల్లలు, వృద్ధులు పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. అత్యవసర పరిస్థితులైతే తప్ప బయటకు వెళ్లొద్దని హెచ్చరించింది. ఉత్తరాది రాష్ట్రాల్లో ఎండలు మండిపోతుంటే.. దక్షిణాది రాష్ట్రాల్లో మాత్రం భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. రుతుపవనాలు చురుకుగా ఉన్నాయని ఐఎండీ అంచనా వేసింది. ఈ వారంలో ఆయా రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని తెలిపింది. జూన్ 20 నాటికి హిమాచల్ ప్రదేశ్‌కు, జూన్ 27 నాటికి పంజాబ్‌కు రుతుపవనాలు చేరుకుంటాయని అంచనా వేసింది. ఇక ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున మధ్యాహ్నం సమయంలో ప్రజలు ఇంటి లోపలే ఉండాలని, కఠినమైన కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, నీరు ఎక్కువగా తాగాలని, తలతిరగడం, అలసట, గుండె కొట్టుకోవడం వంటి వడదెబ్బ లక్షణాల కోసం జాగ్రత్తగా ఉండాలని ఆరోగ్య అధికారులు ప్రజలను కోరారు.

# కెసిఆర్, కిషన్ రెడ్డి ఎప్పటికీ ఒక్కటి కాదు

(మొదటి పేజీ తరువాయి)

ఎంపీలు గెలవడానికి రేవంత్ రెడ్డి సహాయ పడ్డారు. స్వయంగా ఈ మాట బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మల్కాజ్‌గిరిలో ఈటల రాజేందర్‌ను గెలిపించడానికి వేరే ప్రాంతం నుంచి సునీతా మహేందర్ రెడ్డిని నిలబెట్టారు. కిషన్ రెడ్డిని గెలిపించడానికి బీఆర్ఎస్‌లో ఉన్న దానం నాగేందర్‌ని సికింద్రాబాద్‌లో నిలబెట్టారు. కాంగ్రెస్ నుండి గతంలో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా పలుమార్లు పోటీ చేసిన అనుభవం ఉన్న జీవన్ రెడ్డికి కాదని ప్రత్యక్ష రాజకీయాలతో సంబంధం లేని వెలిచాల రాజేందర్‌కు కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్‌పై పోటీకి నిలిపారు. ఇలా నిజమాబాద్‌లో అరవింద్‌పై, మెదక్‌లో రఘునందన్‌పై, ఆదిలాబాద్‌లో నగేశ్‌లపై రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి బలహీన అభ్యర్థులను నిలబెట్టారు. 8 మంది బీజేపీ ఎంపీలలో 7 మందిని రేవంత్ రెడ్డినే గెలిపించారు. బీజేపీ పార్టీ కూడా రేవంత్ రెడ్డిపై ఈగ వాలనివ్వడం లేదు అని వేముల ప్రశాంత్ రెడ్డి గుర్తు చేశారు.

స్వయంగా ప్రధాని మంత్రి మోదీ ఎలక్షన్ ప్రచారంలో తెలంగాణలో ఆర్ ఆర్ ట్యాక్స్ నడుస్తుంది అని మాట్లాడిన ఈడి, సీబీఐ ఎందుకు రావడం లేదు..? ఓటుకు నోటు కేసు ఎటుపోయింది, ఎందుకు జాప్యం జరుగుతోంది..? రేవంత్ రెడ్డి ఢిల్లీకి పోయినప్పుడు రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దొరకదు కానీ ప్రధానిని కలవడానికి 15 నిమిషాల్లో అపాయింట్ మెంట్ ఎలా దొరుకుతుంది..? బండి సంజయ్ బహిరంగంగానే రేవంత్ రెడ్డి పదవి కాపాడుకోవాలని సూచనలు ఇస్తున్నాడు. బీఆర్ఎస్‌ను రాజకీయంగా బొంద పెట్టడానికి కాంగ్రెస్, బిజెపి కలిసి పని చేయాలి అని బండి సంజయ్ అన్నారు. బీజేపీ కాంగ్రెస్ ఒక్కటే అనే సంకేతం బండి సంజయ్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి బీజేపీలో జాయిన్ అయితే స్వాగతిస్తామని ఎంపీ అరవింద్ అంటున్నారు. ఇది రేవంత్ రెడ్డి, బీజేపీ దోస్తానకు సంకేతము కాదా..? నేను బీజేపీ స్కూల్‌లో చదువుకున్న అని రేవంత్ రెడ్డి ఢిల్లీలో అన్నారు. హైదరాబాద్‌లో అన్నది మోదీ విన్నాడో లేదో అని మళ్ళీ అవే మాటలు ఢిల్లీలో మాట్లాడిండు. బీజేపీలోకి వెళ్తాను అని సూచన ఇస్తున్నట్టున్నాడు. కాంగ్రెస్ పార్టీ వాళ్ళు రేవంత్ రెడ్డిని నమ్మకండి.. కాంగ్రెస్ పార్టీని ఖతం చేసి బీజేపీలోకి పోతారు అని ప్రశాంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ తెలంగాణకు ఆత్మ. తెలంగాణ కోసం కేసీఆర్ పోరాడుతున్న సందర్భంలో ఉద్యమకారులపైకి తుపాకీ ఎక్కు పెట్టిన రేవంత్ రెడ్డి తెలంగాణకు శత్రువు. ఏపీకి చంద్రబాబు నీళ్లు తీసుకెళ్తుంటే నోరు ముసుకున్న రేవంత్ రెడ్డి తెలంగాణ శత్రువు. కేసీఆర్ హయాంలో తలసరి ఆదాయంలో దేశంలో మొదటి స్థానంలో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని 4వ ప్లేస్‌కు, జీడీపీలో 4వ స్థానంలో ఉన్న రాష్ట్రాన్ని 13వ స్థానానికి దిగజార్చిన నువ్వు తెలంగాణ శత్రువు. తెలంగాణ అప్పుల పాలైందని, తెలంగాణ ముఖ్యమంత్రిగా వెళ్తే దొంగలా చూస్తున్నారని తెలంగాణ పరువు తీస్తున్న రేవంత్ రెడ్డి తెలంగాణకు శత్రువు అని ప్రశాంత్ రెడ్డి ధ్వజమెత్తారు. బీజేపీ, కాంగ్రెస్ కలిసి తెలంగాణకి అన్యాయం చేస్తున్నారు. 8 మంది కాంగ్రెస్, 8 మంది బీజేపీ ఎంపీలు ఉండి తెలంగాణకు ఒక్క రూపాయి తీసుకురాలే. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న టీడీపీ ఎంపీలు వేల కోట్లు నిధులు తెచ్చుకున్నారు. నిధుల వరద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకుపోతున్నారు. పోలవరం, అమరావతి రాజధాని, విశాఖ స్టీల్ ఎ÷-లాంట్‌కు వేల కోట్లు, బనకచర్లకు జాతీయ హోదా తెస్తుంటే మన కాంగ్రెస్, బిజెపి ఎంపీలు ఒక్క రూపాయి కూడా తెలంగాణకు తేవట్లేదు. కాబట్టి తెలంగాణకి అసలైన శత్రువులు బీజేపీ కాంగ్రెస్ పార్టీలే..? బీఅరెస్ పార్టీకి, కేసీఆర్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం.. బీఆర్ఎస్ ఎంపీలు గెలిచి ఉంటే తెలంగాణకు ఈ గతి పట్టేదా. 45 సార్లు ఢిల్లీకి పోతే 4 సార్లు కూడా రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ దొరకలేదు. తెలంగాణ ముఖ్యమంత్రి బతుకు అలా ఉంది అని ప్రశాంత్ రెడ్డి విమర్శించారు.

## కేబినేట్‌లో గొల్లకుర్మలకు ప్రాతినిధ్యం ఇవ్వాల్సిందే

### ఆలేరు ఎమ్మెల్యే విప్ బీర్ల ఐలయ్య డిమాండ్



**హైదరాబాద్,జూన్12(వార్త వేదిక సూర్య):** తెలంగాణలో గొల్లలు, కుర్మలు వేరని దుష్ప్రచారం చేశారని.. కానీ గొల్లలు, కుర్మలు ఒక్కటే అని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. గొల్ల, కుర్మల తరుపున తాను ఒక్కడినే ఎమ్మెల్యేగా ఉన్నానని గుర్తు చేశారు. గొల్ల, కుర్మలు లేకుండా ఇప్పటి వరకు కేబినెట్ లేదని.. ఈసారి కూడా మంత్రి వర్గంలో గొల్ల, కుర్మలకు చాన్స్ ఇవ్వాలని కోరారు. ఈ విషయంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కూడా కలుస్తాం అని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు. గురువారం పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌ని కలిసి గొల్ల, కుర్మలకు పార్టీలో, మంత్రి వర్గంలో అవకాశం కల్పించాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కోరారు. గొల్ల, కుర్మలకు మంత్రి వర్గంలో, పార్టీ పదవులలో అవకాశం ఇవ్వాలి. గొల్ల, కుర్మలకు ఒక మంత్రి పదవి, ఒక అడ్వైజర్, ఒక ఎమ్మెల్సీ, ఐదు నామినేటెడ్ కార్పొరేషన్లు, ఐదు కమిషన్ సభ్యులు, ఒక వర్కింగ్‌ప్రెసిడెంట్, మూడు వైస్ ప్రెసిడెంట్లు, ఎనమిది ప్రధాన కార్యదర్శులు, ఐదు డీసీసీలు ఇవ్వాలి. తెలంగాణలో గొల్ల, కుర్మలు 28 లక్షలు ఉన్నారు. ఇందులో గొల్లలు 6 లక్షలు, కుర్మలు 22 లక్షలు ఉన్నారు. గొల్లలు, కుర్మలు వేరని దుష్ప్రచారం చేశారు. కానీ గొల్లలు, కుర్మలు ఒక్కటే. గొల్ల, కుర్మల తరఫున నేను ఒక్కడినే ఎమ్మెల్యేగా ఉన్నా. గొల్ల, కుర్మలు లేకుండా ఇప్పటి వరకు కేబినెట్ లేదు. ఈసారి కూడా మంత్రి వర్గంలో గొల్ల, కుర్మలకు చాన్స్ ఇవ్వాలి’ అని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కోరారు. మాకు జనాభా ప్రకారం అవకాశాలు ఇవ్వాలని పీసీసీ అధ్యక్షుడికి విజ్ఞప్తి చేశాం. సీఎం రేవంత్ రెడ్డిని కూడా కలుస్తాం. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో బీసీలకు న్యాయం జరుగుతుంది కానీ.. గొల్ల, కుర్మలకు కూడా అవకాశాలు ఇవ్వాలి. మా గొల్ల, కుర్మలకు న్యాయం చేస్తామని ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబుకు హామీ ఇచ్చారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ దేశానికి రోల్ మోడల్ అయింది. విద్యా, రాజకీయ, ఉపాధి అవకాశాలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదే’ అని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పేర్కొన్నారు.

## ఇదొక ఘోర విషాద ఘటన : విదేశాంగ శాఖ సంతాపం

**అహ్మదాబాద్,జూన్12(వార్త వేదిక సూర్య):** అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాద దుర్ఘటనపై కేంద్ర విదేశాంగ శాఖ ప్రకటన చేసింది. ఈ ప్రమాదంలో చాలా మంది మరణించినట్లు వెల్లడించింది. అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఘటన మాటలకందని పెను విషాదం. ఇప్పటివరకు ఉన్న అప్‌డేట్ ప్రకారం ఇందులో చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. మృతుల్లో ఎక్కువ మంది విదేశీయులు ఉన్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ తెలిపారు. ఘటనకు సంబంధించిన అప్‌డేట్స్‌ను సంబంధిత శాఖకు ఎప్పటికప్పుడు పంచుకుంటాయని పేర్కొన్నారు. ప్రాణ నష్టంపై ఇప్పుడు కచ్చితమైన అంచనాకు రాలేమని, పూర్తి వివరాలకు మరికొంత సమయం పడుతుందని ఆయన తెలిపారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఏఐ171 విమానం కాసేపటికే కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో అందులో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. ద

## మోగిన బడిగంటలు

(మొదటి పేజీ తరువాయి)

సవ్వడి చేసింది. అడుగులో అడుగు వేస్తూ బాల సైనికులు బడి ఒడిలోకి అడుగుపెట్టారు. వేసవి సెలవుల తర్వాత రాష్ట్రంలోని 41 వేల స్కూళ్లు, గురుకులాలు, వసతిగృహాలు గురువారం తెరుచు కొన్నాయి. దీంతో దాదాపు 60 లక్షల మంది విద్యార్థులు తిరిగి బడిబాటపట్టనున్నారు. ఇన్నాళ్లు సెలవుల మజాను ఆస్వాదించి.. ఆటలు పాటలతో గడిపిన చిన్నారులంతా సోమవారం నుంచి చదువుల ప్రపంచంలోకి అడుగుపెట్టనున్నారు. నేపథ్యంలో ప్రభుత్వ బడులను మరింత బలోపేతం చేసే, విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు పాఠశాల విద్యాశాఖ పటిష్ఠ కార్యాచరణను సిద్ధం చేసింది. నూతన విద్యాసంవత్సరం లో చేపట్టే కార్యక్రమాలతో పాఠశాల విద్య, సమగ్ర శిక్ష, స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ టెక్నాలజీ (సైట్)లకు అధికారులు వేర్వేరు ప్రణాళికలను రూపొందించారు.

## జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రుల్లో మార్పులు

### సీతక్కకు నిజామాబాద్ బాధ్యతలు

**హైదరాబాద్,జూన్ 12(వార్త వేదిక సూర్య):** తెలంగాణ ప్రభుత్వం జిల్లా ఇన్‌చార్జి మంత్రులను మారుస్తూ నిర్ణయం తీసుకున్నది. కేబినెట్‌లోకి కొత్తగా తీసుకున్న మంత్రులకు సైతం బాధ్యతలు అప్పగించింది. పాత మంత్రులకు కేటాయించిన జిల్లాలను మార్చింది. మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా గడ్డం వివేక్ వెంకటస్వామి బాధ్యతలు అప్పగించింది.

నల్లగొండకు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఖమ్మం జిల్లాకు వాకిటి శ్రీహరి, ఆదిలాబాద్‌కు జూపల్లి కృష్ణారావు బాధ్యతలు అప్పగించింది. నిజామాబాద్ ఇన్‌చార్జిగా సీతక్క, కరీంనగర్‌కు తుమ్మల నాగేశ్వర రావు, మహబూబ్‌నగర్‌కు దామోదర్ రాజనర్సింహా, రంగారెడ్డి జిల్లాకు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, హైదరాబాద్ ఇన్‌చార్జిగా పొన్నం ప్రభాకర్, వరంగల్ జిల్లా ఇన్‌చార్జిగా పొంగులేటి శ్రీనివాస రెడ్డికి బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183






## విద్యార్థులు మంచిగా చదువుకోని ఉన్నత స్థాయికి ఎదగాలి

### కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్

**సికింద్రాబాద్,జూన్ 12 (వార్త వేదిక సూర్య):** విద్యార్థులు మంచిగా చదువుకోని ఉన్నత స్థాయికి ఎదగాలని సోమాజిగూడ డివిజన్ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం సోమాజిగూడ డివిజన్ బిఎస్ మక్త, ఎంఎస్ మక్త, ఎల్లారెడ్డిగూడ ప్రభుత్వ పాఠశాలలో 2025- 26 నూతన సంవత్సరం ప్రారంభం విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్స్, బ్యాగ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

## రెసిడెంట్ బజార్‌లో కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ పర్యటన

**సికింద్రాబాద్, జూన్ 12 (వార్త వేదిక సూర్య):** రానున్న ఆషాఢ బోనాల మాసం పురస్కరించుకొని రెసిడెంట్ బజార్ లోని పలు దేవాలయంలో ఉన్న రోడ్, డ్రైనేజ్ సమస్యలను తెలుసుకునేందుకు గురువారం స్థానిక మోండా మార్కెట్ డివిజన్



కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ వివిధ అధికారులతో కలిసి పర్యటించారు. ఆమె మాట్లాడుతూ.. ఎ సమస్య ఉన్న వెంటనే పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఆమె వెంట స్థానిక డివిజన్ అధ్యక్షులు జితూగుప్తా, ప్రశాంత్ జైన్ తదితరులున్నారు.

## మహేశ్వరం మండల కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం

**మహేశ్వరం, జూన్ 12 (వార్త వేదిక సూర్య):** ఐసిడిఎస్ ప్రాజెక్టు మహేశ్వరం సిడిపిఓ శాంతి ఆధ్వర్యంలో మహేశ్వరం మండలం సిరిగిరి పురం గ్రామం అలాగే వివిధ గ్రామాలలో ఈ నెల 10, నుండి 17 వ తేదీ వరకు జరుగుతున్న అమ్మ మాట అంగన్ వాడి బాట కార్యక్రమంలో భాగంగా ప్రీస్కూల్ పిల్లల గృహాలు సందర్శించి వారి పిల్లలను తీసుకుని అంగన్ వాడిలో జాయిన్ చేసుకోవడం



జరిగింది, అంగన్ వాడి లో పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు బాలింతలకు ఎగ్ బిర్యాని వంటి తినిపించడం జరిగింది, పిల్లలకు స్కూల్ యూనిఫామ్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సిడిపిఓ శాంతి, సెక్టార్ సూపర్వైజర్ పద్మావతి , పంచాయతీ కార్యదర్శి శివకుమార్. హెచ్ ఎం సరిత. సుగుణ, అంగన్ వాడి టీచర్స్, నీరజ, మంజుల ప్రభ, ఆశ . వి బి కే పద్మ. అమృత. తల్లిదండ్రులు. గ్రామ పెద్దలు. గడికోట శీను. దయ్యాల శీను. వెంకటేష్ గౌడ్. నరసింహ. నవీన్. మల్లేష్. పాండు. రాఘవేందర్. తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్ఠ పెంపునకు కృషి చేయాలి

### - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**మైలర్‌దేవ్‌పల్లి, జూన్ 12 (వార్త వేదిక సూర్య):** ప్రభుత్వ పాఠశాలల్లోనే అధిక సంఖ్యలో విద్యార్థులు చదువుతూ ప్రయోజకులవుతారని ఆశిస్తూ, ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్ఠను పెంపొందించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా, గురువారం రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని శివరాంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో "బడిబాట" కార్యక్రమం



నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, విద్యార్థిని, విద్యార్థులకు పుస్తకాలు, స్కూల్ యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఎంతో నాణ్యమైన బోధన అందిస్తున్నారని, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పోటీ ఇస్తున్నాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పార్టీ డివిజన్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ నుండి ప్రభుత్వ పాఠశాల వైపు తొలి అడుగు

### బాలల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్న అంగన్వాడీ కేంద్రాలు : కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**మైలర్‌దేవ్‌పల్లి, జూన్ 12 (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ శేర్లింగంపల్లి ప్రాజెక్ట్ మైలర్ దేవ్ పల్లి సెక్టార్ బాబుల్ రెడ్డి నగర్ అంగన్వాడీ టీచర్ అనిత ఆధ్వర్యంలో గురువారం గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. సరస్వతి దేవి పూజ చేసి, జ్యోతి ప్రజ్వలించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థినులకు పట్టాలు మరియు ప్రోగ్రెస్ కార్డులను అందజేశారు. అనంతరం వారికి ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... అంగన్వాడీలు చిన్నారుల భవిష్యత్తుకు బీజం వేస్తున్న సంస్థలుగా నిలుస్తున్నాయి. మంచి పాఠశాలలో చేర్పడం ద్వారా వారి చదువు పటిష్ఠమవుతుంది. ప్రభుత్వం విద్య రంగంపై ప్రత్యేక దృష్టి సారిస్తుండటంతో, ప్రతి తల్లి తండ్రి ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకంతో ముందుకు రావాలి అని పేర్కొన్నారు. అంగన్వాడీలు చిన్నారుల తొలి అభివృద్ధి స్థాయిగా నిలుస్తూ, పిల్లలకు పాఠశాలకు ముందు కావలసిన ప్రాథమిక సామర్థ్యాలను అందిస్తున్నాయి. ఇవి తల్లిదండ్రులకి సైతం ఆరోగ్యం, పోషణపై అవగాహన కల్పించే కేంద్రాలుగా సేవలందిస్తున్నాయన్నారు. అంగన్వాడీలు పిల్లలకు



ప్రాథమిక విద్యకు ముందు అవసరమైన నైపుణ్యాలను నేర్పే కేంద్రాలుగా, తల్లులకి పోషకాహారం మరియు ఆరోగ్యంపై అవగాహన కల్పించే వేదికలుగా నిలుస్తున్నాయి అని కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ డివిజన్ అధ్యక్షులు గోద పాండు యాదవ్, సీనియర్ నాయకులు సంతోష్



గౌడ్, వెంకట్ రమణ గుప్తా, యువజన నాయకుడు రమేష్ రెడ్డి, గోపాల్ నాయక్, కిషన్ నాయక్, పాఠశాల చైర్మెన్ జ్యోతి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు అనిత, అంగన్వాడీ టీచర్లు కనకవ్వ, మాధవి, రత్న, ఉపాధ్యాయులు, ఎ.వినోద్ కుమార్, విజయలక్ష్మి, భారతి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# విద్య అభివృద్ధే దేశ భవిష్యత్తు నిర్మాణానికి పునాది

### బాబుల్ రెడ్డి నగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా నోట్‌బుక్స్, యూనిఫాంలు పంపిణీ

### పాఠశాల అభివృద్ధికి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి రూ.3 లక్షల నిధుల హామీ

**మైలర్‌దేవ్‌పల్లి, జూన్ 12 (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లోని బాబుల్ రెడ్డి నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం నోట్‌బుక్స్, యూనిఫామ్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు స్వయంగా పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... కేంద్రంలో మోదీ ప్రభుత్వం విద్యకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తోందని, ప్రతి పిల్లవాడికి నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో అనేక పథకాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్లు, పౌష్టికాహారం వంటి అంశాల్లో సహాయాన్ని కేంద్ర ప్రభుత్వం నిరంతరం అందిస్తున్నదన్నారు. అలాగే, ప్రభుత్వం పాఠశాలల్లో మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు నిబద్ధతతో పనిచేస్తోందని చెప్పారు. తనవంతు బాధ్యతగా ఈ పాఠశాలకు మౌలిక వసతుల అభివృద్ధి కోసం రూ.3 లక్షల నిధులను కేటాయిస్తానని హామీ ఇచ్చారు.

విద్య అభివృద్ధే దేశ అభివృద్ధికి మూలం అని స్పష్టం చేశారు. ప్రధానోపాధ్యాయురాలు అనిత మాట్లాడుతూ, పాఠశాల అవసరాల కోసం నిధులను కేటాయించిన కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు గోద్ పాండు యాదవ్, సీనియర్ నాయకులు సంతోష్ గౌడ్, వెంకట్ రమణ గుప్తా, యువజన నాయకుడు రమేష్ రెడ్డి, గోపాల్ నాయక్, కిషన్ నాయక్, పాఠశాల చైర్మన్ జ్యోతి, ఉపాధ్యాయులు ఎ.వినోద్ కుమార్, విజయలక్ష్మి, భారతి, పార్వతి, అలాగే అంగన్వాడీ టీచర్లు కనకవ్వ, అనిత, మాధవి, రత్న తదితరులు పాల్గొన్నారు.

# అన్యాయ అరెస్టులపై బీజేపీ ఆగ్రహం

### చంచల్గూడ జైలు వద్ద బీజేపీ నేతల పరామర్శ

### కాంగ్రెస్ ఓటు బ్యాంకు కోసం హిందువులను అరెస్టు చేస్తోంది : ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**మైలర్‌దేవ్‌పల్లి, జూన్ 12 (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో ఇటీవల చోటుచేసుకున్న సంఘటనలో అరెస్టయిన హిందూ యువకులను చంచల్గూడ జైలులో కలిసి ధైర్యం చెప్పిన బీజేపీ నేతలు, ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజ భూపాల్ గౌడ్, మహేశ్వరం నియోజకవర్గ నాయకుడు శ్రీరాములు యాదవ్ జైలులో వారికి భరోసా ఇచ్చారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఐఎం తొత్తులుగా వ్యవహరిస్తోంది. హిందూ కార్యకర్తలను అరెస్ట్ చేసి, మౌనంగా ఉండే ప్రభుత్వానికి ఇది తగిన ప్రవర్తన కాదు



అంటూ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మైలార్దేవ్పల్లి డివిజన్‌లో హిందూ కార్యకర్తలు గోరక్షణ కోసం పోరాడుతుంటే, వారినే అరెస్ట్ చేయడం సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. ఆయన ఆరోపించగా, ఆవులను అక్రమంగా తరలించడంపై అధికారులకు సమాచారం ఇచ్చినా చర్యలు తీసుకోలేదని, బొక్కలను చెరువుల పక్కన వదలడంతో స్థానికులు



తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. అలాగే, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఒక మైనార్టీ నేతతో మాట్లాడిన ఆడియో కాల్‌లో ఈ ఘటనకు బీజేపీని బాధ్యుల్ని చేస్తున్నట్లు మాట్లాడడాన్ని ఖండిస్తూ, ఇదంతా ఓటు బ్యాంకు రాజకీయాలు అంటూ విమర్శించారు. బీజేపీ నేతలు తక్షణంగా అరెస్టులను నిలిపివేయాలని, హిందూ కార్యకర్తలపై కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఎంఐఎం కార్యకర్తలపై కూడా సమానంగా చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# సాహెబ్‌నగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో బడిబాట కార్యక్రమం

### - ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్ బి నగర్, జూన్ 12 (వార్త వేదిక సూర్య):** ఎల్.బి.నగర్ నియోజకవర్గంలోని బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్.బి. నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరై, విద్యార్థులు మరియు విద్యార్థినులకు పుస్తకాలు, స్కూల్ యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలల్లోనే అత్యధిక సంఖ్యలో విద్యార్థులు చదువుతూ ప్రయోజకులవుతారని ఆశిస్తూ, ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్ఠను పెంపొందించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు.

"ప్రభుత్వ పాఠశాలల్లో కృషి చేస్తోన్న ఉపాధ్యాయులు ఎంతో నాణ్యమైన బోధన అందిస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పోటీ ఇస్తున్నాయి. రాబోయే రోజుల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరో



హించాలి" అని అన్నారు.అదేవిధంగా, గత ఏడాది పదవ తరగతి పరీక్షల్లో మెరిసిన విద్యార్థులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దినేష్ కుమార్,



నాయకులు సుమన్ గౌడ్, మాధవరం నర్సింహారావు, సతీష్ గౌడ్, గడ్డం మల్లేష్, రాఘవేంద్రరావు, మనోజ్, సతీశ్, కృష్ణ, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ ఫిలిం అవార్డులను ఆపాలని హైకోర్టును ఆశ్రయించాం..

### అవార్డులను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం...

**చందానగర్, జూన్ 12 (వార్త వేదిక సూర్య):** ఈరోజు హైదరాబాదులోని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో తెలంగాణ సినిమా వేదిక TCV మీడియా సమావేశాన్ని నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా TCV గౌరవ అధ్యక్షులు తుమ్మల ప్రఫుల్ రామ్ రెడ్డి, రాష్ట్ర కన్వీనర్ లారా, కో కన్వీనర్ మోహన్ బైరాగి, తదితరులు మాట్లాడారు, వారు ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ ఫిలిం అవార్డులను ఆంధ్ర సినిమాలకు ఇవ్వ కూడదని హైకోర్టులో పిటిషన్ వేశారు, పిటిషన్ స్వీకరించిన కోర్టు రేపు వాదనను వినిపించబోతుంది, కోర్టు ద్వారా తెలంగాణ సినిమాకు న్యాయం జరుగుతుందని భావిస్తున్నాం, తెలంగాణ రాష్ట్రం




వచ్చి 12 సంవత్సరాలు అవుతున్న సినిమా రంగంలో ఆంధ్ర సినీ పెద్దల ఆధిపత్యం ఇంకా కొనసాగుతున్నదని వాళ్లు ఆవేదన వెలిబుచ్చారు, చంద్రబాబు, రేవంత్ రెడ్డి మిలాకత్తై తెలంగాణ సినిమా రంగాన్ని అన్యాయం చేస్తున్నారని వాళ్లు అన్నారు, జూరి కమిటీని రద్దు చేయాలని, తెలంగాణ సినిమా రంగంలో పనిచేస్తున్న వారితో జూరి కమిటీని రూపొందించి అవార్డులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రవి TCV రాష్ట్ర నాయకులు, లక్ష్మీకాంతమ్మ TUJAC మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరీ, ధనలక్ష్మి, జనరల్ సెక్రెటరీ, చంద్రన్న ప్రసాద్, యం.అశోక్. సాయి, కృష్ణ స్వామి, నర్సయ్య.కె, యాదగిరి.పల్లపు తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్ణంగా నిర్మాణమైన రామన్నపేట స్మశాన వాటిక

**రామన్నపేట, జూన్ 12 (వార్త వేదిక సూర్య):**
రామన్నపేట పట్టణ కేంద్రంలో ఉన్న స్మశాన వాటిక నిర్మాణం పేరుతో ప్రజా ప్రతినిధులు కాంట్రాక్టర్లు చేతులు కలుపుకొని తూతు మంత్రంగా నిర్మాణం చేసి చేతులు దులుపుకున్నారు. స్మశాన వాటిక వద్ద దహన సంస్కారాలు అయిన తర్వాత స్నానం చేయడానికి నీళు లేక నీటి పైపులు చెడిపోవడంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రామన్నపేట మండలం బీఎస్పీ మాజీ జనరల్ సెక్రెటరీ నకరెకంటి నరసింహ అన్నారు.

సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం పట్టణంలో లక్షలాది రూపాయలు వెచ్చించి వైకుంఠధామాలను ఏర్పాటు చేసి, అన్ని సౌకర్యాలను కల్పించిన తరుణంలో రామన్నపేట పట్టణ కేంద్రంలో వైకుంఠధామాలను ఏర్పాటు చేశారు. కానీ ఇప్పుడు అసంపూర్ణంగా ఉన్న పట్టించుకునే నాధుడే లేడు. ప్రజలకు ఇబ్బందులు పడుతున్నారు.

ఇప్పుడు చూడవలసిన బాధ్యత అధికారులపై ప్రజాప్రతినిధులపై ఉంది, కానీ రామన్నపేట పట్టణ కేంద్రంలో ఉన్న వైకుంఠధామం నిర్మాణ విషయంలో అధికారులు గానీ ప్రజాప్రతినిధులు గాని ఎందుకు సవితి తల్లి ప్రేమ చూపిస్తున్నారో




అర్థం కాని పరిస్థితి ఉందని పలువురు ప్రజలు బహిరంగ విమర్శలు చేస్తున్నారు. పట్టణ కేంద్రంలో ఉన్న స్మశాన వాటిక ఉంది కానీ నీళు లేక స్నానం చేయడానికి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు శు భ్రంగా లేని పరిస్థితి దాపరించిందని ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే ప్రజల ఇబ్బందులు తొలగించాలని కోరారు.

# బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

**మండల్ ఈగల్ సర్వీసెస్ కమిటీ అథారిటీ చైర్మన్ జి.సబిత**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 12(వార్త వేదిక సూర్య):**
బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ జి.సబిత ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎస్ శిరీష పిలుపునిచ్చారు. సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జరిగిన ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బాల కార్మికుల పై లేబర్ డిపార్ట్మెంట్ స్పెషల్ డ్రైవ్ సందర్భంగా రామన్నపేటలో బైక్ మెకానిక్ వద్ద పనిచేసే కళ్లెం శివాజీ అనే బాల కార్మికుని గుర్తించి వారికి యజమానించి రూ.20,000/- రూపాయల పెనాల్టీ వేసి ఆ డబ్బులని బాల కార్మికునికి చెక్కు ద్వారా అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బాల్యంలో చదువు సరైన ఆహారం ఉన్నప్పుడే సమాజం లో బాలులు అభివృద్ధి అవు తారని ఆ విధంగా అభివృద్ధి అయితేనే దేశం అభివృద్ధి చెందు తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో భార్ సోసియేషన్ అధ్యక్షులు ఎండి మజీద్, ఉపాధ్యక్షులు యాదాసు యాదయ్య, లేబర్



ఆఫీసర్ ప్రవీణ్ చంద్, జె.ప్రభాకర్, ఉయ్యాల హనుమంతు గౌడ్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మామిడి వెంకట్ రెడ్డి, బర్ల డేవిడ్, అడ్వకేట్స్ పాల్వంచ జగతయ్య, నోముల స్వామి, దినేష్ కుమార్, సుక్క శ్రవణ్



కుమార్, రోసీ తామస్, కోనూరు శ్రీనివాస్, గడ్డం నరసింహ, కోర్టు సూపరిండెంట్లు రాజేంద్రప్రసాద్, నరేష్ కుమార్, మధులిక, పోలీసు, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కేఎచ్ఆర్ ఫౌండేషన్ తరుపున మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**ఆత్మకూరు (ఎం), జూన్ 12 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెపహాడ్ గ్రామంలో ముత్తినేని ఎల్లమ్మ,అనారోగ్య కారణంగ మరణించడం జరిగింది వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బీఆరెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో గ్రామ శాఖ ఆధ్వర్యంలో 5,000 రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ, గ్రామశాఖ కాలే మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి శంకరయ్య,మాజీ ఎంపీటీసీ సుంకరి పరుశురాములు,మాజీ గ్రామశాఖ అధ్యక్షులు మిర్యాల బీరయ్య, సెక్రటరీ జనరల్ కొత్తపెల్లి పెంటయ్య, సుంకరి అంజయ్య, కొత్తపల్లి నరసయ్య, మాజీ వార్డ్ మెంబర్ వడ్డబోయిన సుధాకర్, ఆత్మకూరు మండలం టిఆరేస్వి సెక్రెటరీ జనరల్ గజ్జెల్లి మహేష్, ఆకుల వెంకయ్య,సుబ్బురు కనకయ్య, లక్కర్స్ శంకరయ్య, లక్కర్స్ సత్యనారాయణ, సుంకర రామచంద్రు, కొత్తపెల్లి కృష్ణమూర్తి,



సుబ్బురు శ్రీను, కొత్తపెల్లి అశోక్, అల్లం చెట్టి రామచంద్ర గజ్జెల్లి జానీ, గజ్జెల్లి కుమార్, నిరూట్ల నరేష్,కొత్తపెల్లి చంద్రయ్య, కొత్తపెల్లి యాదగిరి, జంపాల మచ్చగిరి,సుంకరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# నక్సలిజాన్ని కాదు - దేశంలో పేదరికాన్ని నిర్మూలించండి

**మోత్కూరు,జూన్ 12 (వార్త వేదిక సూర్య):**
దేశంలో నక్సలిజాన్ని నిర్మూలిస్తామని డెడ్ లైన్ పెట్టిన మోడీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే దేశంలో పేదరికం లేకుండా చేస్తామని డెడ్ లైన్ పెట్టాలని, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నాడు ఆయన మోత్కూరులో విలేఖరులతో మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం గత పదేండ్ల పాలనలో కోటిశ్వరులు శతకోటిశ్వరులుగా మారితే, దేశంలో నిరుద్యోగం, పేదరికం, ఆకలి, దరిద్రం పెరిగిందన్నారు.

కార్పొరేట్లు, పెట్టుబడి దారుల అప్పులు కోట్లలో మాఫీచేసి




వారికి రాయితీలు కల్పిస్తూ, పేద ప్రజలపై జి.ఎస్.టీ.పేరుతో పన్నులు వేసి పేదలను మరింత పేదరికంలోకి నెట్టిందని విమర్శిం చారు. దేశంలో అంతారాలు అసమానతలు పేదరికం పెరిగితేనే ప్రజలనుండి తిరుగుబాటు వస్తుందనే విషయాన్ని బీజేపీ ప్రభుత్వం గుర్తించాలన్నారు. ప్రజాస్వామ్య దేశంలో అతిపెద్ద న్యాయ వ్యవస్థ ఉండగా ఆపరేషన్ కగార్ అంటూ, ఎన్ కౌంటర్ల పేరుతో మావో యిస్టులపై సాగిస్తున్న మారణాహోమాన్ని ఆపి, వారితో శాంతి యుత చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కురిమేటి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి రైతు కేంద్రీకృత రైతు నమోదు ప్రక్రియ సద్వినియోగం చేసుకోవాలి

**-వ్యవసాయ విస్తరణ అధికారి సరిత**

**ఆత్మకూరు (ఎం), జూన్ 12 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో రైతు వేదికలో వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో కేంద్రీకృత రైతు నమోదు ప్రక్రియ చెయ్యడం జరిగింది. పల్లెర్ల క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి సరిత మాట్లాడుతూ.. కేంద్రీకృత రైతు నమోదు ప్రక్రియ అంటే, రైతులందరినీ ఒకే ప్లాట్‌ఫామ్ ద్వారా నమోదు చేసి ఆధార్‌తో అనుసంధానించ బడి, రైతులకు విశిష్ట గుర్తింపు కార్డులను అందించడం. ఈ నమోదు ద్వారా, రైతులు కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలకు అర్హులుగా గుర్తించడం. కావున రైతులందరూ ఫార్మార్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ప్రతి రైతు దీనిలో భాగం కావాలని పల్లెర్ల రైతు వేదిక లో ఈ ప్రక్రియ జరుగుతున్నందున కావాల్సిన పత్రాలు ఆధార్ కార్డు, భూమి పాస్ బుక్,ఆధార్ కార్డులో ఫోన్ నెంబర్ లింక్ గల మొబైల్ ఫోన్ తీసుకుని రైతు వేదిక లేదా మీ సేవ, సిఎస్సి సెంటర్లో నమోదు చేసుకోగలరని సూచించారు.

పల్లెర్లలో 1200 మంది రైతులకు గాను 350 మంది ఆన్లైన్ నమోదు ప్రక్రియ చేసుకున్నారని, పల్లెర్ల క్లస్టర్‌లో పల్లెర్ల, రాఘవపురం, లింగరాజుపల్లి సంబంధించి మిగితా రైతులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో గోపాల్,హైమద్, నర్సమ్మ, నర్సింహా, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తాటి చెట్టుపై నుండి పడి గీత కార్మికుడి మృతి

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 12 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, జనంపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు నోముల వంశీ గౌడ్ వయసు 25 సంవత్సరాలు తండ్రి నోముల చిన్న నర్సింహ అనే వ్యక్తి గీత



వృత్తిలో భాగంగా ఈ నెల 10 మంగళవారం సాయంత్రం బరిశేట్టి బుచ్చయ్య బావి దగ్గర తాటి చెట్టు ఎక్కి కల్లు తీయుచుండగా ప్రమాదవశాత్తు మోకు జారీ తాటి చెట్టుపై నుండి కిందపడి తలకు తీవ్ర గాయాలయినాయి. గాయపడిన వంశీ గౌడ్‌ను రామన్నపేట ప్రభుత్వ ఏరియా దవాఖానలో చికిత్స చేసి, నార్కట్ పల్లి లోని కామినేని హాస్పిటల్ కు తరలించారు. పరిస్థితి విషమించి సీరియస్ గా ఉందని కొత్తపేటలోని ఓమిని హాస్పిటల్ కు తరలించి చికిత్స అందిస్తున్నారు. హాస్పిటల్లో చికిత్స పొందుతూ గురువారం రోజు ఉదయం 11:00 గంటల సమయంలో మృతి చెందారు. మృతి చెందిన గీత కార్మికుడికి ప్రభుత్వం ద్వారా వచ్చే ఎక్స్‌గ్రేషియా మంజూరు చేసి, నిరుపేద అయిన నోముల చిన్న నరసింహ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కోరారు.






## వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా బ్రహ్మోత్సవ వేడుకలు

**మోత్కూరు, జూన్ 12 (వార్త వేదిక సూర్య):**
మోత్కూరు పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా గురువారం నాడు రెండో రోజు పూజా కార్యక్రమం వేద,మధ్య మంత్రాలతో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆరాధన , చాతుస్థానార్చన , అగ్ని ప్రతిష్ట, ధైనతేయ హోమం, మూలమంత్రం హోమం, నిత్య పుణ్యహోమం వంటి సాంప్రదాయ కార్యక్రమాలు సాంప్రదాయ బద్దంగా జరుగుతున్నాయి. భక్తుల సందడి మధ్య తీర్థ ప్రసాద వితరణ, రెండోరోజు బ్రహ్మోత్సవ వేడుకలు జరుగుతున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలలో స్థాని కులు,భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొంటూ తమ మొక్కులను తీర్చుకుంటున్నారు.

## మాజీ ఆర్మీ, ఎస్.బి .ఐ. మాజీ క్యాషియర్ ఆకాల మృతి పట్ల ఎమ్మెల్యే సంతాపం

**మోత్కూరు, జూన్ 12 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ పరిధిలో కొండడప గ్రామానికి చెందిన మాజీ ఆర్మీ అధికారి, ఎస్.బి.ఐ. క్యాషియర్ కొప్పుల కృష్ణారెడ్డి గురువారం అనారోగ్యంతో హైదరాబాద్ లోని తన నివాసంలో ఆకాల మృతి చెందారు. ఆయన ఆకాల మృతి పట్ల తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ సంతాపం తెలిపి కృష్ణారెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని ఓదార్చారు.



ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు, గుర్రం లక్ష్మీ నర్సింహ్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రవెల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## క్షౌర వృత్తిదారుల సమస్యలపై జూన్ 17న చలో ఇందిర పార్క్

**- రాష్ట్ర కార్యదర్శి చేన్నారం మల్లేష్**

**రామన్నపేట, జూన్ 12 (వార్త వేదిక సూర్య):** ఈరోజు రామన్నపేట మండల కేంద్రంలో తెలంగాణ క్షౌరవృతిదారుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా క్షౌరవృతిదారులకు ప్రభుత్వం ఉచిత కరెంటు పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, ఎల్టి 2 కేటగిరీ నుండి ఎల్టి 4 కేటగిరిగా మార్చాలని కోరుతూ.. కోరుతూ ఈ నెల జూన్ 17న ఇంద్ర పార్క్ ముందు జరిగే ధర్నాలో క్షౌరవృత్తి దారులం దరూ పాల్గొని జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నారం మల్లేష్ కోరారు... రామన్నపేట మండలంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ వృత్తిదారులకు (సెలూన్ షాపులకు ) 200 యూనిట్లు ఉచితంగా అందించిన గత ప్రభుత్వం ఈ ప్రభుత్వంలో ఇప్పటివరకు పెండింగ్లో బిల్లులు చెల్లించకుండా కరెంట్ అధికారులు వృత్తిదారులను వేధిస్తున్నారని తక్షణమే ప్రభుత్వం స్పందించి నిధులు విడుదల చేసి బిల్లులు చెల్లించాలని కోరారు. వృత్తిదారులకు ప్రభుత్వమే ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని, 50 సంవత్సరాలు నిన్న క్షౌర వృత్తి దారులకు వృద్ధాప్య పింఛను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేతి వృత్తి దారుల సంఘం నాయకులు బొడ్డు పల్లి వెంకటేశం ,వేముల సైదులు, టౌన్ అధ్యక్షులు రాపర్తి గణేష్ , జిల్లా నాయకులు పాల్వంచ ప్రతాప్, వేముల మల్లేష్, అశోక్, నరేష్, రవి, తదితరుల పాల్గొన్నారు.




## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట

**తేదీ : 12/06/2025, గురువారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 24,82,521/-**

**శ్రీ స్వామి వారికి 1700 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 85,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 99,600/- |
| కైంకర్యములు | - | 300/- |
| సుప్రభాతం. | - | 10,700/- |
| బ్రేక్ దర్శనం. | - | 1,44,300/- |
| వ్రతాలు | - | 1,20,800/- |
| వాహన పూజలు | - | 11,100/- |
| VIP దర్శనం | - | 3,15,000/- |
| ప్రచారశాఖ | - | 12,565/- |
| పాతగుట్ట | - | 44,890/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 2,99,500/- |
| యాదఋషి నిలయం | - | 1,27,864/- |
| సువర్ణ పుష్పార్చన | - | 68,916/- |
| శివాలయం | - | 6,400/- |
| శాశ్వత పూజలు | - | 17,500/- |
| పుష్కరిణి | - | 600/- |
| ప్రసాదవిక్రయం | - | 10,58,360/- |
| లాకర్స్ | - | 360/- |
| అన్నదానం | - | 58,766/- |
| విమాన గోపురం | - | Nill |
| లీజెస్ | - | Nill |
| ఇతరములు | - | Nill |



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## శంషాబాద్ ఏ.సీ.పీ. శ్రీకాంత్ గౌడ్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన సీనియర్ జర్నలిస్ట్ వెంకటేశ్వర్లు



**శంషాబాద్, జూన్ 12 (వార్త వేదిక సూర్య):** శంషాబాద్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ (ఏ.సి.పి.)గా ఇటీవల పదవీ బాధ్యతలు స్వీకరించిన శ్రీకాంత్ గౌడ్ ను తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి, మీడియా సెల్ రాష్ట్ర అధ్యక్షులు బి.వెంకటేశ్వర్లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించినట్లు వెంకటేశ్వర్లు గురువారం నాడు మోత్కూరులో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

## సరస్వతి విద్యాలయంలో ఘనంగా అక్షరాభ్యాస కార్యక్రమం

**ఆత్మకూరు (ఎం), జూన్ 12 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పాఠశాలలు పునఃప్రారంభం సందర్భంగా సరస్వతీ విద్యాలయం పాఠశాలలో వేదపండితులు బ్రహ్మశ్రీ మూటకొండూర్ కార్తీక్ శర్మ



ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండ్ తౌర్ర విష్ణు మరియు ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య లు మాట్లాడుతూ విద్య యొక్క గొప్పతనాన్ని క్రమశిక్షణ మరియు సంస్కారంతో కూడిన చదువును నేర్చుకొని భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని చిన్నారులను ఆశీర్వదించారు. పాఠశాల ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య చిన్నారులకు పండ్లు ,పలకలు అందచేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కొమిరిషెట్టి ఐలయ్య, ఉపాధ్యాయులు చెరుకు విష్ణు ,యాసిన్,సుధాకర్,లలిత,మహేశ్వరి,సంతోష ,సంధ్య, మాధవి, కృష్ణవేణి,గంగా,లక్ష్మి ,ఉపేంద్ర, పరకాల నర్సయ్య విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలను వెంటనే పరిష్కరిస్తాం

**మోత్కూరు, జూన్ 12 (వార్త వేదిక సూర్య):** రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను భూభారతి రెవెన్యూ సదస్సులో తమ దృష్టికి దరఖాస్తు రూపంలో తీసుక



వస్తే సాధ్యమైనంతవరకు వెంటనే పరిష్కరిస్తామని తహశీల్దార్ పి .జ్యోతి తెలిపారు. గురువారం నాడు మోత్కూరు మండలం పనకబండ గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ సదస్సు లో 35 మంది రైతుల నుంచి ఇచ్చిన దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ఎం ఉపేందర్, ఆర్.ఐ.లు జే సుమన్, శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ ఇంద్ర కుమార్, సర్వేయర్ ఖజా అహ్మద్, రికార్డు అసిస్టెంట్లు దాసరి వీరన్న, బుంగ చరణ్ రాజ్, రెవెన్యూ సిబ్బంది నర్సింహ్మ,, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు, నోట్ బుక్స్ ఏకరూప దుస్తులు పంపిణీ

**మోత్కూరు, జూన్ 12 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలం పాటిమట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పాఠశాల ప్రారంభమైన క్రమంలో పాఠశాలకు వచ్చిన విద్యార్థులందరికీ పుస్తకాలు ,నోట్ బుక్స్, ఏకరూప దుస్తులు పంపిణీ చేసినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు



మిర్యాల దామోదర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో కన్నా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తున్నామని అన్నారు. బడి ఈడు పిల్లలు తమ పాఠశాల చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు దర్శనం వెంకన్న, చిరుమర్తి యాదయ్య, ముక్కమూల లింగమలు ,.అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ కే సంధ్య, గ్రామస్తులు రాచకొండ కనకయ్య, కురుమేటి యాదయ్య , బూడిద ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.





# పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులు గుర్తింపుకు చిహ్నం

### - రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ

**భూదాన్ పోచంపల్లి, జూన్ 12 (వార్త వేదిక సూర్య):** పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులు ఒక కళ మాత్రమే కాదని, గుర్తింపుకు చిహ్నం అని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు.

గురువారం ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా, పోచంపల్లి గ్రామం లో ఇక్కత్ చేనేత కార్మికులతో మాట్లాడటమే కాకుండా, పోచంపల్లి టూరిజం టెక్స్టైల్ పార్కులో పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులను పరిశీలించారు. అంతేకాక చేనేత కార్మికులతో ముఖా ముఖి మాట్లాడి చేనేత కార్మికుల సంక్షేమం, వారి స్థితిగతులు, సమస్యలను తెలుసుకున్నారు.

అనంతరం రాష్ట్ర గవర్నర్ టెక్స్ టైల్ పార్కు సమావేశ మందిరంలో నేత కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ చేనేత అనేది ఒక కళ అని ,ప్రత్యేకించి పోచంపల్లి ఇక్కత్ చీరలు, ఉత్పత్తులు ప్రపంచ ప్రసిద్ధిగాంచాయని, ఇటీవల ప్రపంచ సుందరీ మణుల సందర్శనతో 30 శాతం అమ్మకాలు పెరిగాయని తెలియడం సంతోషమన్నారు. పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులను ఎలా తయారు చేస్తారో తాను స్వయంగా చూసి తెలుసుకున్నానని,

గతంలో పోచంపల్లి చీరల పై పుస్తకాల్లో మాత్రమే చదివానని, ఇది తనకు మంచి అనుభవం అని అన్నారు. పోచంపల్లి గ్రామంలో చేనేతలో చాలామంది నిష్ణాతులు ఉన్నారని, ఆఫ్ సిల్క్, కాటన్ వంటి అన్ని రకాల ఉత్పత్తులను తయారు చేస్తున్నారని ,భవిష్యత్తులో పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులకు మంచి అవకాశాలున్నాయని తెలిపారు. అయితే పోచంపల్లి ఉత్పత్తులకు మరింత ప్రాచుర్యంతో పాటు ,మార్కెటింగ్ తీసుకువచ్చేందుకు అహ్మదాబాద్‌లోని ఎన్ ఐ టి, ఐ ఐ టి సహకారంతో స్థానిక నేత కార్మికులు కలిసి అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని, ప్రత్యేకించి మార్కెటింగ్, డిజైనింగ్ ,డయింగ్ అన్ని విషయాల్లో అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. పోచంపల్లి చేనేత కార్మికులతో మాట్లాడిన అనంతరం ఇక్కత్ ఉత్పత్తులకు మార్కెటింగ్ సమస్య

ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అంతేకాక నకిలీ ఇక్కత్ సమస్యను కూడా నేత కార్మికులు చెబుతున్నారని, ఈ రెండింటిని గుర్తించి పరిష్కరించాల్సిన అవసరం ఉందని అన్నారు .ప్రస్తుతం పోచంపల్లి నేత కార్మికులు నేతతోపాటు, ఉత్పత్తి ,కలర్, మార్కెటింగ్, డిజైనింగ్ అన్ని వారే చూడడం వల్ల ఇక్కత్ ఉత్పత్తులను విస్తృతి చేసేందుకు అవకాశం లేదని తెలిపారు. మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించినట్లయితే చేనేత కార్మికులను

కాపాడిన వారమవుతామని,ఇక్కత్ చేనేత వారసత్వంగా వస్తున్న ఒక కళ అని అన్నారు. హ్యాండ్లూమ్స్ కూడా హ్యాండీక్రాఫ్ట్ కోవలోకే వస్తాయని, అలాంటి పోచంపల్లి చేనేత ఉత్పత్తులలో భాగంగా దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పద్మశ్రీ అవార్డు పొందిన వారు కూడా పోచంపల్లి గ్రామంలో ఉండటం అభినందనీయమని అన్నారు. నేత కార్మికులకు ఉన్న సమస్యలు చాలా చిన్నవని, వాటిని సులభంగా పరిష్కరించవచ్చని, రాష్ట్ర ప్రభుత్వం నేత కార్మికుల కు ప్రస్తుతం అమలు చేస్తున్న పథకాలు బాగున్నాయని చెప్పారు. పోచంపల్లి ఇక్కత్ చీరలు తెలంగాణ వ్యాప్తంగానే కాకుండా, దేశంలోని ప్రతి మూలకు తీసుకువెళ్లవచ్చని, కార్మికులు

ఇలాగే పని చేసుకుంటూ ముందుకు వెళ్లాలని అన్నారు . ప్రభుత్వ జూనియర్ కళాశాలకు డిజిలైజేషన్ కోసం 10 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నానని ప్రకటించారు.

రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ స్థాయి లాంటి వ్యక్తులు పోచంపల్లి ఉత్పత్తులను పరిశీలించేందుకు రావడం రెండవసారి అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు అన్ని రకాలుగా అవకాశాలు కల్పిస్తూ ఆదుకుంటున్నదని, ముఖ్యంగా థ్రిఫ్ట్ స్కీమ్, ఇన్సూరెన్స్ స్కీమ్, రుణమాఫీ, నేతన్న భరోసా, వంటి పథకాల ద్వారా సహకారం అందిస్తున్నామని తెలిపారు.

అలాగే నేత కార్మికుల కోసం ప్రత్యేకించి కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డును ప్రతి సంవత్సరం ఇస్తున్నామని, ఇందులో భాగంగా 25 వేల రూపాయల నగదు, శాలువాతో సన్మానిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో చేనేతలు వివిధ రా ప్రాంతాలలో అభివృద్ధి చెంది ఉన్నాయని, పీతాంబరి చీరలు, ఆర్మూర్ చీరలు, సిద్దిపేట గొల్లభామ చీరలు ప్రసిద్ది అని తెలిపారు. టెస్కో ద్వారా చేనేత మెటీరియల్ సేకరిస్తున్నామని, ఈ సంవత్సరం పోచంపల్లి రా మెటీరియల్ ను 6 కోట్ల రూపాయలతో సేకరిస్తున్నట్లు తెలిపారు.

భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పోచంపల్లి గ్రామానికి ప్రపంచ సుందరి మణులు రావడం వల్ల పోచంపల్లి ఉత్పత్తుల అమ్మకాల మార్కెటింగ్ 30 శాతం పెరిగిందని, అంతే కాక ప్రపంచ వ్యాప్తంగా పోచంపల్లికి ప్రచారం వచ్చిందని, రాష్ట్ర గవర్నర్ రాకతో పోచంపల్లి మరోసారి ప్రాచుర్యం పొందిందని అన్నారు .రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల కు యాదాద్రి భువనగిరి జిల్లాకు థ్రిఫ్ట్ పథకం కింద 90 కోట్ల



రూపాయలు ఇచ్చిందని, అలాగే రుణ మాఫీ కింద ఆర్థిక సహాయం ఇవ్వనుందని, నేతన్న భరోసా ,నేతన్న బీమా వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు.

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ గవర్నర్ లాంటి వ్యక్తులు నేతన్నలను ప్రోత్సహించడం సంతోషకరమని అన్నారు. ప్రస్తుతం ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని ఐఐటి, ఎన్ఐటి ద్వారా మరింత మెరుగైన విధంగా పోచంపల్లి ఉత్పత్తులను పెంపొందించుకునేందుకు అవకాశాలున్నాయని, పోచంపల్లిలో దశాబ్దాల తరబడి చేనేత కార్మికులు ఉత్పత్తులను తయారు చేస్తున్నారని, ముఖ్యంగా మహిళా కార్మికులు చేనేత చీరల తయారీలో ప్రముఖ పాత్ర వహిస్తున్నారని ,దీని ద్వారా ప్రతి నెల 15 నుండి 20 వేల వరకు వారు సంపాదిస్తున్నారని, అయితే మారుతున్న పరిస్థితుల దృష్ట్యా చేనేత కార్మికులు అదనపు ఆదాయాని కై ప్రభుత్వానికి నివేదిస్తున్నారని దీన్ని దృష్టిలో ఉంచు కొని త్వరలోనే మార్కెటింగ్, డిజైనింగ్ వంటివి ఎలా అభివృద్ధి చేయాలో రాష్ట్ర గవర్నర్ సూచనలను పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

పద్మశ్రీ అవార్డు గ్రహీత గజం అంజయ్య మాట్లాడుతూ పోచంపల్లి చేనేత ఉత్పత్తులు బాగున్నాయని, అయితే మార్కెటింగ్ సరిగాలేదని, ఈ సమస్యను పరిష్కరిస్తే నేత కార్మికులు బాగుపడ తారని, వ్యవసాయ రంగానికి సహకరించినట్లు గానే చేనేత రంగానికి కూడా ప్రభుత్వం సహకారం అందించాలని కోరారు. మరో పద్మశ్రీ అవార్డు గ్రహీత గజం గోవర్ధన్ మాట్లాడుతూ పోచంపల్లి గ్రామం ఇక్కత్ కు మాత్రమే ప్రసిద్ది కాదని, ఇది నాలుగు రకాల సబ్జెక్టులతో ముడిపడి ఉందని నేత, డయింగ్, కలర్ అన్నిరకాల పరిజ్ఞానం ఉన్న కార్మికులు ఇందులో ఉన్నారని, అయితే వీరి కోసం అదనంగా ఏం చేయగలమో ఆలోచించాల్సిన అవసరం ఉందని, చేనేత కార్మికులందరికీ జియో ట్యాగింగ్ ఇవ్వాలని ,ఇక్కత్ పరిజ్ఞానాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని అన్నారు.

అంకం పాండు మాట్లాడుతూ ప్రభుత్వం నేత కార్మికుల కోసం అమలు చేస్తున్నవివిధ పథకాల వల్ల నేత కార్మికులకు ఆత్మస్థైర్యం తో పాటు, జీవన ప్రమాణాలు పెరిగాయని ,థ్రిఫ్ట్ పథకం వల్ల తనాకు రెండు లక్షల 15 వేల రూపాయలు వచ్చాయని ,పిల్లల చదువుకు వినియోగించానని,అయితే నేత కార్మికులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు .

భారత గగన అనే నేత కార్మికు రాలు మాట్లాడుతూ 30 సంవత్సరాల నుండి తాను మగ్గం నేస్తున్నానని, చిన్నప్పుడే తన భర్త చనిపోతే నలుగురు పిల్లల్ని చేనేత పైన ఆధారపడి బ్రతికించు కుంటున్నానని, ప్రభుత్వం థ్రిఫ్ట్ పథకాన్ని పెట్టడం బాగుందని అయితే చేనేత కార్మికులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

గుర్రం హేమలత మాట్లాడుతూ తాను ప్రభుత్వం ప్రవేశపెట్టిన థ్రిఫ్ట్ పథకంలో చేరి 36 నెలలు రెండు వేల రూపాయల చొప్పున చెల్లించామని, రెండు లక్షలు వచ్చాయని, దీని ద్వారా ఇళ్లు నిర్మించుకున్నని, తమకు చాలా సంతోషంగా ఉందని, మళ్ళీ తిరిగి పొదుపు చేస్తామని తెలిపారు.

మరో నేత కార్మికురాలు శశికళ మాట్లాడుతూ చేనేత బీమా పథకం వల్ల చేనేత కార్మికులకు న్యాయం చేకూరుతుందని ,తన




భర్తకు పక్షవాతం వస్తే తినడానికి కూడా తిండి లేకుండేదని,ఇప్పుడు చేనేత వల్ల భరోసా వచ్చిందని, చేనేత కార్మికులందరికీ జియో ట్యాగింగ్ ఇవ్వాలని కోరారు. తడక రమేష్ మాట్లాడుతూ చేనేత కు జియో ట్యాగింగ్ ఏర్పాటు చేయడం సంతోషమని మార్కెటింగ్ రంగంలో 600 మంది పోచంపల్లిలో ఉన్నారని, వారికి కూడా జియో ట్యాగింగ్ ఇవ్వాలని, వారికి గుర్తింపు ఇవ్వాలని, నకిలీ ఇక్కత్ వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, నకిలీని అరికట్టాలని, పోచంపల్లిలో యార్న్ డిపో ఏర్పాటు చేయాలని, కల్యాణలక్ష్మి పథకం కింద ప్రభుత్వం లక్ష పదివేల రూపాయలు ఇస్తున్నదని, దానితోపాటు, ఒక పోచంపల్లి చీర, దోతిని ఇస్తే బాగుంటుందని సూచించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ ఉపేందర్, భాగ్యలక్ష్మి, యాదగిరి అనే నేత కార్మికులకు నేతన్న రుణాల కింద 5 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. నేతన్న పొదుపు పథకం కింద యాదాద్రి భువనగిరి జిల్లా మొత్తానికి రెండు కోట్ల పదిహేను లక్షల 25 వేల రూపాయల చెక్కును నేత కార్మికులకు అందజేశారు. అంతకుముందు పార్కులో ఏర్పాటు చేసిన పోచంపల్లి ఇక్కత్ పట్టు వస్త్రాలను రాష్ట్ర గవర్నర్ పరిశీలించడమే కాకుండా, నేత కార్మికుల ఇళ్లకు వెళ్లి వారి స్థితిగతులను, జీవన విధానాలను, ఇక్కత్ ఉత్పత్తుల తయారీలో వారుఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పి ఆకాంక్ష యాదవ్ వందన , అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు ,రాష్ట్ర గవర్నర్ ఓ ఎస్ డి భవాని శంకర్ , భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, రాష్ట్ర చేనేత జోలి శాఖ డైరెక్టర్లు వెంకటేశ్వరరావు,ఇందుమతి , జిల్లా ఏడి శ్రీనివాసరావు , చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి , చౌటుప్పల్ ఏ సి పి మధుసూదన్ రెడ్డి, చౌటుప్పల్ సిఐ రాములు, స్థానిక ఎస్సై కంచర్ల భాస్కర్ రెడ్డి , రాష్ట్ర చేనేత నాయకులు తడక వెంకటేష్ , తడక రమేష్ , టై అండ్ డై అధ్యక్షుడు భారత లవ కుమార్, చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు , మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పా క మల్లేష్ యాదవ్, జిల్లా నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, మర్రి నర్సింహారెడ్డి, ఏన్నం శివకుమార్ చింతకింది రమేష్, ముస్కూరి నరసింహ, కుడికాల రామ్ నరసింహ, వనం దశరథ, అధికారులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

### బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవ సందర్భంగా

## ఇటుక బట్టీలలో ఆకస్మిక తనిఖీలు

### - నిర్వహించిన లేబర్ ఆఫీసర్ ప్రవీణ్ చంద్ మరియు లీగల్ వాలంటీర్ బత్తుల గణేష్

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 12 (వార్త వేదిక సూర్య):** ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రామన్నపేట మండలంలోని ఇటుక బట్టీలలో లేబర్ ఆఫీసర్ ప్రవీణ్ చంద్ మరియు లీగల్ వాలంటీర్ బత్తుల గణేష్ లు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. మండల పరిధిలోని కొమ్మాయిగూడేం గ్రామంలో గల బాలాజీ బ్రిగ్స్ (బీబీసీ) ఇటుక తయారీ కేంద్రం ను జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అదేశాలనుసారం, మండల న్యాయ సేవా అధికార సంస్థ అధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు చేయగా అక్కడ 15 మంది వలస కూలీలు ఉన్నట్లు, వారి కుటుంబాలలో



(04) నలుగురు పిల్లలు ఉన్నట్లు గుర్తించారు. వారి తల్లిదండ్రులకు మాట్లాడి పిల్లలను పాఠశాలకు పంపించి, పెద్దలు పనులు చేసుకోవాలని సూచించారు. అనంతరం వారికి బాల కార్మిక చట్టాలపై అవగాహన కల్పించారు.

## చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలి

### అమ్మ మాట - అంగన్వాడీ బాట కార్యక్రమం

**గట్టుప్పల,జూన్ 12 (వార్త వేదిక సూర్య):** గట్టుప్పల మండల కేంద్రం లో అమ్మ మాట అంగన్వాడి బాట సిడిపిఓ లావణ్య ఆధ్వర్యంలో అంగన్ బాట కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. అంగన్వాడి కేంద్రల్లో రెండున్నర సంవత్సరల నుంచి ఐదేళ్లలోపు చిన్నారులను అంగన్వాడీ కేంద్రలకు పంపించాలని కోరారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెడు తున్న పౌష్టిక ఆహారం ఎగ్ బిర్యానీ చిన్నారులకు గర్భిణీ బాలింతలకు వడ్డించారు. పలు విద్యార్థులకు అక్షరబ్యాసం చేయించారు.

అంగన్వాడీ కేంద్రలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో, సీడీపీఓ లవణ్య, ఏసీడిపిఓ వెంకటమ్మ,సూపర్ వైజర్ యాదమ్మ,పంచాయతీ సెక్రెటరీ షఫి, ఆశావర్కర్ వేదవతి అంగన్వాడీ టీచర్లు రామ,జయలక్ష్మి, మంజుల, సుజనా, అంజిబాయ్,ఆయా లక్ష్మమ్మ మూతమ్మ, గర్భవతులు బాలింతలు చిన్నారులు పాల్గొన్నారు.





### సేంద్రియ వ్యవసాయంపై

## అవగాహన సదస్సు

**మోత్కూరు, జూన్ 12 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో ఇండియన్ ఇన్సి ట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ వారి ఆధ్వర్యంలో సిరి స్వచ్ఛంద సంస్థ సహకారంతో గురువారం నాడు పర్యావరణ పరిరక్షణ సేంద్రియ వ్యవసాయంపై సదస్సును నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆ”యా సంస్థ నిర్వాహకులు సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస్‌లు మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయంపై క్లుప్తంగా విశ్లేషించి కెమికల్స్ వాడకంపై భవిష్యత్ తరాల లాభ,నష్టాల గురించి వారు వివరించారు. రైతులు తాము చెప్పిన సూచనలు పాటించాలని రైతు సంఘాలకు కంపోస్ట్ ఎరువులు తయారు చేసే యూనిట్లకు ఉచితంగా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్.పి.ఓ. వల్లం సైదులు , మాజీ సర్పంచ్ మర్రిపల్లి యాదయ్య, ఉప సర్పంచ్ ఎడ్ల భగవంత్, రైతు ఉత్పత్తి దారుల సంఘం సభ్యులు యాస మాధవి, బండ మంజుల, ముక్కాముల మత్స్యగిరి, ఆలే చంద్రయ్య, కే.నర్సింహ్మాచారి మత్స్య గిరి తదితరులు పాల్గొన్నారు.






## జయశంకర్ సార్ బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న వెలిమినేడు పిఎసిఎస్ చైర్మన్ ఏనుగురఘుమా రెడ్డి

**చిట్యాల రూరల్, జూన్ 12 (వార్త వేదిక సూర్య):**
తెలంగాణ ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ సార్ బడిబాట కార్యక్రమంలో భాగంగా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆదేశానుసారంవెలిమినేడుగ్రామంలో బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న PACS- చైర్మన్ ఏనుగు రఘు మా రెడ్డి. చిట్యాల తహశీల్దారు కృష్ణా నాయక్. విద్యార్థులకు పుస్తకాలు అందజేసారు. బడి ఈడుపిల్లలను బడికి పంపించి, గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచి ప్రభుత్వ బడిని కాపాడుతూ....ప్రభుత్వం ద్వారా అందించే ఉచిత నాణ్యమైన విద్యను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి. వెలిమినేడు-జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నర్సిరెడ్డి గ్రామ పంచాయతీ కార్యదర్శి తాటికొండ లింగస్వామి, ఉపాధ్యాయలు మరియు తాజా మాజీ సర్పంచ్ లు దేశబోయిన మల్లమ్మ,సామిడి మోహన్ రెడ్డిలి గ్రామ పెద్దలు అంతటి నర్సింహ,సుర్కంటి సత్తి రెడ్డి, కాటం సత్తయ్య,అంతటి శ్రీనివాస్,మేడబోయిన సత్తయ్య,మంకాల లింగస్వామి,అంశాల శ్రవణ్ కుమార్,గోలి అరవింద్,ఉమ్మెంతల శివ,తదితరులు పాల్గొన్నారు

## హద్దు రాళ్ళను తొలగించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

### న్యాయం కోసం వెళితే ఎస్సై బెదిరిస్తున్నాడు

### బాధితులు భూపాల్ రెడ్డి, రామేశ్వరి ఆవేదన

**నల్లగొండ, జూన్ 12 (వార్తా వేదిక సూర్య):** నా యొక్క స్వంత భూమిలోనికి అక్రమంగా చొరబడి హద్దురాళ్ళను తొలగించిన వ్యక్తులపై చట్టరీత్యా చర్య తీసుకోగలరని పర్వతగిరి గ్రామానికి చెందిన బాధితులు గార్లపాటి భూపాల్ రెడ్డి, గార్లపాటి రామేశ్వరిలు పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కనగల్ మండలం జి చెన్నారం గ్రామంలో గతంలో కుకుట్ల శేఖర్ వద్ద సర్వే నెం. 70,71 లలో ఎ. 3-00 భూమిని కొనుగోలు చేశాం. ఆ భూమి ధరణిలో నమోదు అయ్యి 2021 పాస్ బుక్ ను పొందాం.ఆ భూమిని మండల సర్వేయర్, జిల్లా సర్వేయర్ సర్వే చేసి హద్దులు కూడా చూపించారు. ఆ రిపోర్టు ప్రకారం మేము భూమికి పోలీసు వారి సమక్షంలో హద్దు రాళ్ళు పాతుకొని కంచె ఏర్పాటు చేసుకున్నాం. ఇటీవల మా పక్క భూమి యజమాని కంచర్లకుంట్ల వెంకట్ రామ్ రెడ్డి సంబంధించిన వ్యక్తులు హద్దురాలను కంచెను తొలగించారు. ఈ విషయంపై కనగల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే ఎస్ ఐ మమ్ముల్ని బెదిరిస్తున్నాడు. నేను పోలీస్ స్టేషన్లో పని చేసినంతవరకు మీరు ఆ భూమి మీదికి పోవద్దు ఒకవేళ పోతే ఆడ మనిషి అని చూడకుండా లోపల వేస్తా అని బెదిరిస్తున్నాడు. మీకు న్యాయం కావాలంటే రు.10



లక్షలు ఇస్తే భూ సమస్య పరిష్కారం చేస్తానని, లేకుంటే అసలు పరిష్కారం కాదనీ బెదిరిస్తున్నాడని ఆరోపించారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడం జరిగిందని బాధితులు తెలిపారు. దీంతోపాటు అదే గ్రామంలో ఇంకా వేరే భూమి నుండి అందులో తోట వేశాం. మేము ప్రతిరోజు తోట దగ్గరకు వెళ్తాము ఇదే క్రమంలో మాపై ఎవరైనా దాడి చేయవచ్చని ప్రాణభయం ఉంది. మమ్మల్ని రక్షించాలని సంబంధిత అధికారులను కోరారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మాకు న్యాయం చేసి,రక్షణ కల్పించాలని వేడుకుంటున్నారు.

## గుర్రంపోడ్ కె జి బి వి పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ,జూన్ 12 (వార్తా వేదిక సూర్య):** కె జి బి వి గుర్రంపోడ్ పాఠశాలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలనుండి కె జి బి వి లకు వచ్చే విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్నటువంటి అన్ని సదుపాయాలు, నాణ్యమైన విద్యా, పౌష్టిక ఆహారం అందించుటలో సిబ్బంది అందరు బాధ్యత యుతంగా ఉండి,బాలికల విద్యాసాధికారత కు,ఉన్నత విద్యాభ్యాసానికి పాత్ర వహించాలని ఆదేశించారు.



విద్యార్థులను బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని భుజంతట్టి ప్రోత్సహించి, మిఠాయిలు పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో యం పి డి వో మంజుల , తాజా మాజీ సర్పంచ్ సయ్యద్ మియా ఉప సర్పంచ్ జిల్లా లాలయ్య,పాఠశాల ఎస్ ఓ విజయశ్రీ, సెక్రటరీ నాగరాజు, రాజకీయ ప్రముఖులు,అధికారులు,పుర ప్రముఖులు, పాఠశాల సిబ్బంది హాజరయ్యారు.

# ఆర్టీసీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వ స్పందించాలి

### కార్మిక సంఘాలను అనుమతించాలి

### 4వ రీజియన్ మహాసభలో వక్తల పిలుపు

**నల్లగొండ,జూన్ 12 (వార్తా వేదిక సూర్య):**
ఆర్టీసీలో కార్మిక సంఘాలను అనుమతించి కార్మిక సమస్యల ను పరిష్కరించాలని, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం టి ఎస్ ఆర్ టి సి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) నల్లగొండ రీజియన్ నాలుగో మహాసభ దోడ్డి కొమరయ్య భవన్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసి కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఆ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ, అనేక సార్లు రవాణా శాఖ మంత్రికి, ఆర్టీసి యాజమాన్యానికి వినతిపత్రాలను, ఆర్టీసి యూనియన్లు సమర్పించి. అనేక రూపాలలో ఆందోళనలు నిర్వహించాయని అన్నారు. గత 18 నెలలుగా ప్రభుత్వం నుండి కాని, ఆర్టీసి యాజమాన్యం నుండి కాని ఎలాంటి స్పందన రాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత 2013 బాండ్ల డబ్బులు విడుదల చేయటం, 2017 వేతన సవరణ జరపటాన్ని ఆర్టీసి కార్మికులు గుర్తుంచుకుంటారని వారు అన్నారు. వేతన సవరణ ద్వైపాక్షిక చర్చ ల ద్వారా జరపటం చట్టబద్ధమని, అయితే 2017 వేతన సవరణ ఏకపక్షంగా జరిగిందని, అరియర్స్ ను రిటైర్మెంట్ సమయంలో చెల్లిస్తామని ప్రకటించి తీరని అన్యాయం చేసిందన్నారు. అందులో అలవెన్సులు వంటివి ఇంకా అనేకం పరిష్కరించవలసిన సమస్యలు ఉన్నాయని వారు అన్నారు. మరో రెండు వేతన సవరణలు, 2017 ఏరియర్స్, పెరిగిన పనిభారం, ఉద్యోగ భద్రత, అధికారుల వేధింపులు లాంటి అనేక సమస్యలతో ఆర్టీసి కార్మికులు ఇబ్బందిపడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యులు చనిపోయినా, ఇంట్లో పెళ్ళిళ్ళు ఉన్నా సెలవులు కూడా ఇవ్వకుండా అధికారులు వేధిస్తున్నారని, యూనియన్ నాయకులు స్పందించి అధికారులతో మాట్లాడబోతే యూనియన్లు లేవని చెబుతున్నారని వారు అన్నారు. ఇటువంటి వైఖరి వల్లనే కార్మికులలో తీవ్రమైన అసంతృప్తి పెరుగుతున్నదని ప్రభుత్వం గుర్తించాలన్నారు.సమస్యలపై సమ్మె దాకా వెళ్ళొద్దని, రవాణా శాఖా మంత్రితో చర్చించమంటూ ముఖ్యమంత్రి చెప్పటం మంచిదేనని, అయితే సమస్యలపై వినతిపత్రాలు ఇచ్చినప్పుడే




యూనియన్లను, మేనేజ్మెంటును కూర్చోబెట్టి చర్చిస్తే సమ్మె దాకా వెళ్ళాల్సిన అవసరమే రాదని, సమ్మె చేయాలన్న కోరిక ఏ కార్మికులకు ఉండదని, ఎక్కడైనా విధిలేని స్థితిలోనే సమ్మెకు వెళతారని, ఇప్పుడు కూడా చర్చలకు నిర్దిష్ట ప్రతిపాదన ఏదీ ప్రభుత్వం నుండి రాలేదని వారు అన్నారు.గత ప్రభుత్వం నిరంకుశ వైఖరితో ఆర్టీసి యూనియన్లను నియంత్రించారని, కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే, యూనియన్ల కార్యకలాపాలు పునరుద్ధరిస్తుందని, ఆర్టీసి కార్మికులు మనసారా నమ్మి కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేశారని అన్నారు. కానీ యూనియన్ల కార్యకలాపాలు ఇంకా అనుమతించకపోవటంతో తమ సమస్యలు చెప్పుకొనే వేదికలు లేకుండా పోయాయని, కార్మికులు ఎంతో ఆశాభంగం చెందారని ప్రభుత్వం గుర్తించాలని వారు విజ్ఞప్తి చేశారు. తక్షణమే ప్రభుత్వం ఆర్టీసి కార్మిక సంఘాలతో చర్చలు జరిపి, సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.

కార్మికుల పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మార్పు చేసి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని జూలై 9 న జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కోశాధికారి కేవీస్ రెడ్డి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పి.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. యూనియన్ నిబంధనల ప్రకారం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి డిపో నుండి రాష్ట్ర ఆల్ ఇండియా వరకు మహాసభలు నిర్వహించి రెండు సంవత్సరాలు చేసిన కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్తు రెండు సంవత్సరాలకు చేపట్టవలసిన కర్తవ్యాలను రూపొందించుకోవడం జరుగుతుందని అన్నారు పూర్తిచేసుకుని మరియు గురువారం రీజియన్ మహాసభ పూర్తి చేసుకోవడం జరిగిందని అన్నారు.

జూన్ 21 22 తేదీల్లో ఖమ్మంలో 4వ రాష్ట్ర మహాసభ లు నిర్వహించడం జరుగుతుందని ఎంపికైన ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ మహాసభలో గత రెండు సంవత్సరాల కాలంలో నిర్వహించిన కార్యక్రమాలను రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్ కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టగా సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. ఈ మహాసభలలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య రీజియన్ అధ్యక్షులు కందుల నరసింహ రీజియన్ నాయకులు ఎం సి మౌళి, కే శ్యామ్ సుందర్, సిహెచ్ రేవతి, కృష్ణయ్య, గులామ్ రసూల్, రవి, రమేష్, లక్ష్మయ్య, బోడ స్వామి, శ్రీ కంట్లం, కె వి రెడ్డి, రాజయ్య, వినయ్ కుమార్, సైదులు, యాదప్పా, నరసింహయ్య తదితరులు పాల్గొన్నారు.

# మోదీ పాలనలో దేశం గర్వించేలా అభివృద్ధి

### బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎంపీ ఈటల రాజేందర్

**నల్లగొండ,జూన్ 12 (వార్తా వేదిక సూర్య):**
గత 11 సంవత్సరాల్లో భారతదేశం అనేక రంగాల్లో అసాధారణ పురోగతి సాధించిందని, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ స్పష్టం చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతకుముందు మోడీ ప్రభుత్వం 11 ఏళ్ల అభివృద్ధి " కార్యక్రమాల సందర్భంగా పట్టణంలోని పద్మా నగర్ లో చేనేత కార్మికులను పరామర్శించి హనుమాన్ నగర్ దేవాలయం వద్ద మొక్కని నాటారు. జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన 11 ఏళ్ల సుపరిపాలనపై ఛాయచిత్ర ప్రదర్శనను ప్రారంభించారు. గత 11 ఏళ్లలో మోడీ ప్రభుత్వం మీద ఒక్క అవినీతి ఆరోపణ కూడా రాలేదని, ఇది దేశ ప్రజల నమ్మకానికి నిదర్శనమన్నారు. పేద, అణగారిన వర్గాలకు పెద్దపీట వేసేలా మోడీ పాలన ఉండిందని అన్నారు. రైతులు, యువత, మహిళలు ఈ నాలుగు ప్రధాన విభాగాల అభివృద్ధి కోసమే ప్రతి కార్యక్రమం రూపకల్పన చేశారని అన్నారు. భారతదేశం నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, ఇటీవలే 4 ట్రిలియన్ డాలర్స్ ఎకానమీగా మారిందని తెలిపారు. పన్నుల వ్యవస్థలో సమగ్ర మార్పులు చేసి, జీఎస్టీ ద్వారా "వన్ నేషన్ వన్ ట్యాక్స్" లక్ష్యాన్ని సాధించామని తెలిపారు. 2014లో 6.91 కోట్ల పన్నులు కట్టే వారు ఉండగా, ఇప్పుడు 15.66 కోట్లకు పెరిగిందని వివరించారు. మరోవైపు దేశంలో అమృత్ భారత్ పథకం కింద



1300 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తుండగా 1.46 లక్షల కి.మీ. జాతీయ రహదారులు, 7.7 లక్షల కిమీ గ్రామీణ రహదారులు నిర్మించామని చెప్పారు. రైల్వే బడ్జెట్ 29,056 కోట్ల నుంచి 2.42 లక్షల కోట్లకు పెరిగిందని, 136 వందే భారత్ రైళ్లు ప్రారంభించామని వివరించారు. ఇక ఉడాన్ స్కీం ద్వారా సామాన్యులకూ విమానయానాన్ని అందుబాటులోకి తెచ్చామని, 2014లో 71 విమానాశ్రయాలు ఉండగా ఇప్పుడు 159కి పెరిగినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం 2014లో లాభాల్లో ఉన్న రాష్ట్రం, మోడీ విధానాలను పాటించకపోవడంతో ఇప్పటికి 10 లక్షల కోట్ల అప్పుల్లో కురుకు పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షోభంలో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను అద్భుతంగా నిలబెట్టి, ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దిన ఘనత మోదీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రధాని మోదీ నాయకత్వ పటిమతో ప్రపంచ దేశాలతో భారత్‌కు స్నేహపూర్వక సంబంధాలు మెరుగయ్యాయని తెలిపారు. పాకిస్థాన్ ఉగ్రవాదులు భారత మహిళల బొట్టు తుడిచి, భర్తలను వారి కళ్ల ముందే చంపిన దుశ్చర్యకు మోదీ ప్రభుత్వం 'ఆపరేషన్ సిందూర్' ద్వారా గట్టిగా ప్రతీకారం తీర్చుకుందని ఆయన గుర్తుచేశారు. అనేక ప్రజా సంక్షేమ పథకాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో మోడీ నడిపిస్తున్నాడని ఈటల వివరించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం పెద్దఎత్తున నిధులు కేటాయిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కేంద్రం సహకరించడం లేదని అబద్ధపు ప్రచారం చేయడం దారుణమని ఆయన విమర్శించారు.

బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సునీతా రెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి,బిజెపి నాయకులు పిల్లి రామరాజు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లెబోయిన శ్యామ్ సుందర్, వీరెల్లి చంద్రశేఖర్, కన్మంత రెడ్డి శ్రీదేవి రెడ్డి,కంకణాల నివేదిత రెడ్డి, దోనూర్ వీరారెడ్డి బిజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పాలకూరి రవిగౌడ్, బీజేపీ రాష్ట్ర నాయకులు కర్నాటి సురేష్,లాలు నాయక్, మిరియాల వెంకటేష్, మహిళా మోర్చా రాష్ట్ర నాయకులు కొండేటి సరిత, బీజేపీ జిల్లా నాయకులు లకడ పురం వెంకటేశ్వర్లు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు రావెల కాశమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో గాడి తప్పిన విద్యా వ్యవస్థ : పట్టించుకోని ముఖ్యమంత్రి

### - ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు

**నల్లగొండ,జూన్ 12 (వార్తా వేదిక సూర్య):**
నల్లగొండ.భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం ఆకారపు నరేష్ అధ్యక్షతన దోడ్డి కోమరయ్య భవనంలో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు హాజరై మాట్లాడుతూ.. ఈరోజు నుంచి నూతన విద్యా సంవత్సరం ప్రారంభంవిద్యార్థులకు పాఠశాలలు, సంక్షేమ హాస్టల్ ,గురుకులాలు , అనేక సమస్యలతో స్వాగతం పలుకుతూ మరో విద్యా సంవత్సరంలోకి అడుగుపెట్టిన విద్యార్థి లోకానికి శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేక పోవడం తో రాష్ట్రంలో విద్యా రంగం పై సమీక్ష కూడా చేయలేని పరిస్థితిలో రాష్ట్ర ముఖ్యమంత్రి వున్నారని అన్నారు.

రాష్ట్రంలో పెండింగ్లో వున్నా స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా పేద మధ్యతరగతి విద్యార్థుల చదువులు ముందు పోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కంకణం కట్టుకుందని అన్నారు.రాష్ట్రంలో గిరిజన సంక్షేమ హాస్టళ్లు కు, గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థుల కూ కానీ 6నెలల మెస్ కాస్మెటిక్ చార్జీలు విడుదల చేయడానికి ప్రభుత్వానికీ చేతులు రావడం లేదని అన్నారు.రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు అద్దె భవనాల్లో నడుస్తున్న SC,ST,BC, మైనార్టీ గురుకులాలకు అద్దె చెల్లించక పోవడంతో గురుకుల భవనాలకు తాళాలు వేస్తున్నా ప్రభుత్వం





పట్టించుకోకుండా విద్యార్థులపై సవతి తల్లి ప్రేమ చూపుతుంది అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వస్తే ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ మాటలు కోటలు దాటాయి తప్ప ఆచరణ గడప దాట లేదన్నట్లు వుందని అన్నారు.నల్లగోండ జిల్లా లో 219ప్రభుత్వ పాఠశాలలు మూసివేస్తు న్నారని .అనేక పత్రిక లలో ,టీవి చానల్ లో వస్తున్నాయి. రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క ప్రభుత్వ పాఠశాలను మూసివేయను అని స్వయంగా ముఖ్యమంత్రి చెప్పిన మాటలు నీటీ మూటలేనా అని ప్రశ్నించారు. నల్లగొం డ జిల్లా లో ప్రభుత్వ పాఠశాలలను మూసివేయాలనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేంత వరకు నల్లగొండ జిల్లా వ్యాప్తంగా బలమైన సమరశీల విద్యార్థి ఉద్యమాలను చేపడతామని హెచ్చరించారు.నల్లగొండ జిల్లా లో ఇప్పటి వరకు 2లక్షల పాఠ్యపుస్తకాలు రావాల్సిన అవసరం వుందని తక్షణమే విద్యాశాఖ అధికారులు దృష్టి సారించాలని అన్నారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని నల్లగొండ జిల్లా విద్యారంగ సమగ్ర అభివృద్ధి కోసం భవిష్యత్తులో సమరశీల పోరాటాలు నిర్వహించాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కుర్ర సైదా నాయక్, జిల్లా ఆఫీస్ బేరర్స్ కోరే రమేష్,బుడిగ వేంకటేష్,రవిందర్ , కిరణ్, జగదీష్,జగన్, వీరన్న, సైఫ్, తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం ఉంటే డిసిసి ఇవ్వండి లేదంటే సామాన్య కార్యకర్తగా పనిచేస్తా..

### - కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి

**నల్లగొండ,జూన్ 12 (వార్తా వేదిక సూర్య):**
అవకాశం ఉంటే డిసిసి ఇవ్వండి, లేదంటే సామాన్య కార్యకర్తగా పనిచేస్తానని, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి అన్నారు. గురువారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నేను కాంగ్రెస్



కార్యకర్తగా 30 సంవత్సరాలు ప్రజల్లో ఉన్న,యువజన మరియు జిల్లా అధ్యక్షుడి గా, జిల్లాలో పార్టీ పదవులు చేపట్టానని, నాకు డిసిసికి అవకాశం కల్పించాలని అధిష్టానాన్ని కోరారు. నాకు అధిష్టానం కేటాయించిన రాష్ట్ర ఉపాధ్యక్ష పదవికి న్యాయం చేయలేనని, నేనుండేది నల్లగొండలో రాష్ట్రస్థాయిలో చాలా పెద్ద నాయకులు ఉన్నారు. వారికి ఈ పదవి కేటాయించాలని కోరారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తామన్నారు.నా అభిప్రాయంను మా నా యకత్వానికి తెలియజేశాను. కావాలని కొంతమంది రాజకీయంగా సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారు.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా అభివృద్ధిలో పూర్తిస్థాయిలో ముందడుగు వేస్తుందన్నారు.డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇందిరమ్మ ఇండ్లు నిజమైన లబ్ధిదారులకు అవకాశం కల్పించాము. నల్లగొండ పట్టణంలో సీసీరోడ్లు, డ్రైనేజీ పనులు 600 కోట్లతో పూర్తిస్థాయిలో పనులు జరుగుతున్నాయన్నారు. రీజినల్ రింగ్ రోడ్‌లో త్వరలో నష్టపరిహారం చెల్లించడం జరుగుతుంది. అదేవిధంగా పనులను కూడా త్వరలో ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. రింగ్ రోడ్‌లో వ్యవసాయ భూములు ప్లాట్లు కోల్పోయిన రైతులకు, యజమానులకు, ప్రజలకు మంత్రి న్యాయం చేస్తారని హామీ ఇచ్చారు.

నల్లగొండ పట్టణంలో శరవేగంగా అభివృద్ధి జరుగుతుందని, దీనికి ప్రజలందరూ సహకరించాలని కోరారు.అభివృద్ధిలో ముందస్తు ఆలోచనలతో ముందుకెళ్తున్నామన్నారు.

ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అభవన్ రమేష్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, తదితరులు నాయకులు పాల్గొన్నారు.



## రేషన్ షాప్‌ను అకస్మికంగా తనిఖీ చేసిన తహాశీల్దార్

**మోత్కూరు, జూన్ 12 (వార్త వేదిక సూర్య):**
మండలంలోని పనకబండ గ్రామంలో చౌక ధరల దుకాణాన్ని గురువారం నాడు తహశీల్దార్ పి.జ్యోతి అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జూన్, జులై ఆగష్టు మాసాల బియ్యాన్ని ఈనెల 30 వరకు పంపిణీ చేయాలని తెలిపారు. రేషన్ కార్డు లబ్ధిదారులు ఎవరు ఇబ్బందులకు గురి కాకుండా చూసుకోవాలని సదరు డీలర్"ను ఆదేశించారు. అదేవిధంగా లబ్ధిదారులు సకాలంలో తమ బియ్యం తీసుకోవాలని కోరారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




# భూభారతితో సమస్యల పరిష్కారం...

**- తహసిల్దార్ వీరాబాయ్**

**చౌటుప్పల్, జూన్ 12 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మండలంలోని చౌటుప్పల్ మండలంలోని దేవలమ్మ నాగారం గ్రామంలో గురువారం భూభారతి కార్యక్రమం తాసిల్దార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్నామని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని ఆమె కోరారు. భూభారతిలో రైతులు ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆమె కోరారు ఈ ఈ భూభారతి కార్యక్రమం ఎంతో చక్కటి అవకాశం ఈ అవకాశాన్ని సమస్యలు ఉన్నవారు వినియోగించుకోగలరని ఆమె కోరారు ఈ రెవెన్యూ సదస్సులో 29 అర్జీలు



వచ్చాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ బాణాల రామ్ రెడ్డి మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థికి సన్మానం, జ్ఞాన దీప్తి పురస్కారం అందజేత

**సంస్థన్ నారాయణపురం, జూన్ 12 (వార్తా వేదిక సూర్య):** సంస్థన్ నారాయణపురం మండలంలోని ఆదర్శ పాఠశాల పదో తరగతి పరీక్ష ఫలితాల్లో జునైరా మహుష్ విద్యార్థిని 544 మార్కులు సాధించి స్కూలు టపర్‌గా నిలిచిన సందర్భంగా బడుగు రామస్వామి కమలమ్మ ఫౌండేషన్, పాలకూర్ల శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్




ఆధ్వర్యంలో విద్యార్థినికి పాలకూర్ల మురళి శాలువతో ఘనంగా సన్మానం చేసి, పై చదువుల కోసం ఆర్థిక సహాయం జ్ఞాన దీప్తి పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు మీ కంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని సమాజంలో మంచి పేరు సంపాదించాలని ఐఏఎస్, ఐపీఎస్ కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో దబ్బటి శేఖర్ , ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ దీపా జోషి , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ అనుదీప్‌ను కలిసిన కార్పొరేటర్ డా. హేమ సామల

**సికింద్రాబాద్, జూన్ 12 (వార్త వేదిక సూర్య):** కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల గురువారం జిల్లా కలెక్టర్ అనుదీప్ ను మర్యాద పూర్వకంగా కలిసి డివిజన్ లో ఉన్న కొన్ని ప్రభుత్వ భూములను ప్రయివేట్ వ్యక్తులు కబ్జాకు ప్రయత్నిస్తున్నట్లు ఆమె కలెక్టర్ గారికి తెలిపారు ప్రభుత్వ భూములను కాపాడాలని, అక్రమదారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సీతఫలమండి డివిజన్ సంబంధించిన తారా బాయ్ అనే వృద్ధురాలు పెన్షన్ రావడం లేదని ఏమి కారణాల వల్ల పెన్షన్ తొలగించారు తెలియదు అని ఆమె పెన్షన్ పై ఆధారంతో జీవనం సాగిస్తోందని స్పెషల్ కేస్ గా పరిగణించి మళ్ళీ పెన్షన్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు సీతఫలమండి డిగ్రీ కళాశాలలో నిర్మాణంలో ఉన్నందున విద్యానగర్ లోని డిగ్రీ కళాశాలకు షిఫ్ట్ చేయడం జరిగింది ప్రస్తుతం విద్యానగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మౌలిక వసతులు కల్పించేందుకు 25 లక్షలు మజూరు చేసినట్లు




కార్పొరేటర్ సామల హేమ గారికి కలెక్టర్ గారు తెలియజేశారు. సుభాష్ చంద్రబోస్ నగర్ లో మిగిలిన డబుల్ బెడ్రూం లను లబ్ధిదారులకు మంజూరు అయ్యాయి అని త్వరలోనే ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ గారి చేతుల మీదుగా లబ్ధిదారులకు పత్రాలు అందజేస్తారు అని కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల తెలిపారు

## సచివాలయ నగర్‌లో ఉమెన్ థీమ్ పార్క్ పనులను

# పరిశీలించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్‌బి నగర్, జూన్ 12 (వార్త వేదిక సూర్య):** బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని సచివాలయ నగర్ దగ్గర నిర్మిస్తున్న ఉమెన్ థీమ్ పార్క్ నందు జరుగుతున్న పనులను ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఈ ఉమెన్ థీమ్ పార్క్ నందు అభివృద్ధి పనులకు దాదాపు కొన్ని లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.మళ్ళీ అదనపు నిధులు కావాల్సిన నేపథ్యంలో మళ్లీ అధికారులచే సంప్రదింపులు జరిపి మరికొన్ని నిధులు మంజూరు చేయడం జరిగిందని గుర్తు చేశారు.కానీ కొందరు కాంగ్రెస్ నాయకులు సుధీర్ రెడ్డికి ఎక్కడ మంచిపేరు వస్తోందో అని అభివృద్ధి పనులు నిలిపివేశారు.మళ్ళీ ఎట్టకేలకు ఇప్పుడు అవే నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభించడం జరుగుతుంది అని



తెలిపారు.అభివృద్ధిని కొన్నిరోజులు మాత్రమే అడ్డుకోగలరు.కానీ ఎల్లప్పుడూ అడ్డుకోలేరని అన్నారు.పనులు త్వరగా పూర్తిచేసి మహిళలకు అందుబాటులోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అధికారులు రమేష్ బాబు, దామోదర్ నాయకులు మధుసాగర్, గండికోట శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# పంటల మార్పిడితో అధిక దిగుబడులు..

**వ్యవసాయ శాస్త్రవేత్తలు సునీత, వాణిశ్రీ, సుజాత**

**చౌటుప్పల్, జూన్ 12 (వార్తా వేదిక సూర్య):** వ్యవసాయంలో రైతుల పంటల మార్పిడి వల్ల అధిక దిగుబడులను సాధించవచ్చునని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు వి సునీత, కే వాణిశ్రీ, సుజాత లు తెలిపారు. చౌటుప్పల్ మండలంలోని లింగోజిగూడెం క్లస్టర్ అంకిరెడ్డిగూడెం రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు ఆధ్వర్యంలో గురువారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ సునీత, డాక్టర్ వాణిశ్రీ, డాక్టర్ సుజాతలు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ సునీత మాట్లాడుతూ కోతులు, పందుల వలన జరిగే పంట నష్ట నివారణ పద్ధతులను వివరించారు. అడవి పందుల నివారణకి సోలార్ ఫెన్సింగ్ అలాగే ప్రత్యామ్నాయ పంటలుగా సజ్జ, ఆముదం వేసుకోవచ్చునని, కోతుల నివారణకి కాకర, మిరప ప్రత్యామ్నాయ పంటలుగా పండించుకోవచ్చునని తెలిపారు.

డాక్టర్ వాణిశ్రీ మాట్లాడుతూ తక్కువ యూరియా వాడడం, అవసరమేరకు రసాయనాలను వినియోగించడం, సాగునీటిని ఆదా చేసుకోవడం, పంట మార్పిడి పాటించడం, చెట్లను పెంచి పర్యావరణ రక్షించడం గురించి అవగాహన కల్పించారు. డాక్టర్



సుజాత మాట్లాడుతూ వరి కొయ్యలు కాల్చకుండా ఎరువుగా ఎలా ఉపయోగించుకోవాలో తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు మాట్లాడుతూ వరిలో సమగ్ర సస్యరక్షణ గురించి తెలిపారు.

ఈ కార్యక్రమంలో లింగోజిగూడ వ్యవసాయ విస్తరణ అధికారి టి.ఉమామహేశ్వరి, రైతులు పాల్గొన్నారు.



# చౌటుప్పల్‌లో ఎంపీ ఈటల రాజేందర్‌కు ఘన స్వాగతం

**చౌటుప్పల్, జూన్ 12 (వార్తా వేదిక సూర్య):** భారతీయ జనతా పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ నల్లగొండ బిజెపి జిల్లా కార్యాలయంలో అమృతకాలం వికసిత భారత్, సేవా, పేదల సంక్షేమానికి 11 సంవత్సరాల మోడీ పాలనపై మేధావులతో ఇష్టాగోష్టి కార్యక్రమానికి హాజరవుతున్న సందర్భంగా గురువారం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లింగోజిగూడెం చౌరస్తా వద్ద బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి మూలమాలలు శాలువాళ్ళతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రమణ గోని శంకరయ్య, చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్, లింగోజిగూడెం మాజీ సర్పంచ్ రమణగోని దీపిక శంకరయ్య, జిల్లా నాయకులు బత్తుల జంగయ్య గౌడ్, ముత్యాల భూపాల్ రెడ్డి, ఉడుగు యాదయ్య, మాజీ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు, పిల్ల బుచ్చయ్య, కడారి ఐలయ్య, రాధారపు సత్తయ్య, లగ్గొని పాండు, గట్టు మొగులయ్య, భూత్ అధ్యక్షులు ఇటికాల దామోదర్ రెడ్డి, కాకులారం మల్లారెడ్డి, పదాధికారులు పాల్గొన్నారు.




# భూభారతితో సమస్యల పరిష్కారం

**- డిప్యూటీ తహసిల్దార్ సిద్ధార్థ్ కుమార్**

**చౌటుప్పల్, జూన్ 12 (వార్తా వేదిక సూర్య):** రైతులు ప్రజలు భూ సమస్యలు భూభారతిలో పరిష్కరించుకోవాలని చౌటుప్పల్ డిప్యూటీ తాసిల్దార్ సిద్ధార్థ కుమార్ తెలిపారు చౌటుప్పల్ మండలంలోని చిన్న కొండూరు గ్రామంలో గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ కుమార్ మాట్లాడుతూ భూ సమస్యలు ఉంటే భూభారతిలో తమ సమస్యలు పరిష్కరించుకోవాలని ఆయన రైతులను ప్రజలను కోరారు రెవెన్యూ సదస్సులో 205 అర్జీలో వచ్చాయని వాటిలో ఎక్కువగా పేర్లు తప్పుగా ఉన్నాయని సరిదిద్దాలని ఫిర్యాదులు వచ్చాయని ఆయన తెలిపారు ప్రభుత్వం భూభారతి కార్యక్రమంతో ప్రజల సమస్యలు పరిష్కారం కానున్నాయని ఆయన తెలిపారు ఈ సదా అవకాశాన్ని ప్రజలు వినియోగించుకొని తమ సమస్యలు పరిష్కరించుకున్నట్లయితే మంచి మార్గం ఉంటుందన్నారు. ఈ రెవెన్యూ సదస్సుకు మంచి స్పందన వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సుధాకర్ సీనియర్ అసిస్టెంట్ శ్రీలక్ష్మి మరియు సిబ్బంది పాల్గొన్నారు.






## కరెంట్ షాక్‌కు గురైన

# కోడిని కాపాడిన భాస్కర్

**మోత్కూరు,జూన్ 12 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామంలోని ఎస్సీ కమిటీ హాల్ దగ్గర 15 కే.వీ ట్రాన్స్ఫార్మర్ వద్ద మూగజీవి అయ్యినటువంటి కోడిపుంజుకు విద్యుత్ షాక్ తగలడంతో శ్వాస కోల్పోయింది. అక్కడే ఉన్న 108 టెక్నీషియన్ తొంట భాస్కర్ తక్షణమే మూగ జీవికి సి.పి.ఆర్ చేసి కాపాడారు .మూగజీవిని కాపాడిన భాస్కర్ ను స్థానికులు అభినందించారు.




## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే

# పేదప్రజల కల సాకారం..

**- కాంగ్రెస్ నాయకులు సుర్కంటి బాలకృష్ణారెడ్డి**

**చౌటుప్పల్, జూన్ 12 (వార్తా వేదిక సూర్య):** కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కల సాకారాం చేస్తుందని 9 వ వార్డు కాంగ్రెస్ నాయకులు సుర్కంటి బాలకిషా రెడ్డి అన్నారు గురువారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదో వార్డులో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు అనంతరం బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ మునుగోడు అభివృద్ధి ప్రదాత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన ఆవుల మమత భూమి పూజ చేశారని ఆయన తెలిపారు పేద ప్రజల కల కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ దండా అరుణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మలిగేసాయి, మామిండ్ల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ట్రేడ్ లైసెన్స్ తీసుకోని వారికి నోటీసులు జారీ

**తడి, పొడి చెత్తపై అవగాహన**

**- మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి**


**చౌటుప్పల్, జూన్ 12 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మున్సిపాలిటీలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం 20 వార్డు బంగారుగడ్డ లో పురపాలక మేనేజర్ శ్రీధర్ రెడ్డి తమ సిబ్బందితో తిరుగుతూ ట్రేడ్ లైసెన్సులు తీసుకోని వారికి నోటీసులు జారీ చేశారు. తడి చెత్త, పొడి చెత్తపై అవగాహన కల్పించారు.

10వ వార్డు బీసీ కాలనీ నందు మహిళా సంఘం సభ్యులతో, కాలనీ వాసులతో కలిసి చెత్తను కాల్చివేయరాదని, తప్పకుండా మున్సిపల్ వాహనానికి వేసి తమ ఆరోగ్యాలు కాపాడుకోవాల్సిందిగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బీసీ కాలనీలోని ఓహెచ్ఎస్ ఆర్ నీళ్ల ట్యాంక్ దగ్గర క్లోరినేషన్ టెస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రేణు కుమార్, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభాల టాక్స్ రద్దు చేయాలని

# ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌కు కేబుల్ ఆపరేటర్ల వినతి

**జగిత్యాల, జూన్ 12 (వార్తా వేదిక సూర్య):** విద్యుత్ స్తంభాల ద్వారా కేబుల్ టీవీ వైర్లు కట్టి కేబుల్ ప్రసారాలను ఇంటింటికి అందజేస్తున్న కేబుల్ ఆపరేటర్ల నుండి విద్యుత్ శాఖ వారు గ్రామ పంచాయతీస్థాయిలో 15 రూపాయలు మున్సిపాలిటీ పరిధిలో 20 రూపాయలు ప్రతి నెల కరెంటు బిల్లులతో వసూలు చేస్తున్నారని విద్యుత్ స్తంభాల ఫీజు రద్దుచేసి తమను ఆదుకోవాలని ఎమ్మెల్యేను కోరుతూ గురువారం నియోజక వర్గం కేబుల్ టీవీ ఆపరేటర్లు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. సొంత పెట్టుబడితో గత 30 సంవత్సరాలుగా కేబుల్ టీవీ నిర్వహించుకుంటున్నామని ప్రభుత్వం మీద ఆధారపడకుండా జీవనం కొనసాగిస్తున్నామని కాగా విద్యుత్ శాఖ వారు కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా గ్రామీణ ప్రాంతాల్లో కేబుల్ టీవీ వ్యవస్థ లేకుండా చేసి పేద ప్రజల వినోదాన్ని తాకట్టు పెట్టేలా వ్యవహరించడం సరికాదని ఈ చర్యల వల్ల ఆపరేటర్ల జీవనోపాధి కోల్పోవడమే కాకుండా పేద ప్రజలకు వినోదం భారమవుతుందని అన్నారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి ఆపరేటర్ల సమస్యను మానవీయ దృక్పథంతో పరిశీలించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు.



## హరిహరవీరమల్లు
# ఎఫెక్ట్స్ కోసం భారీగా ఖర్చు

హరిహర వీరమల్లు చిత్రం భారీ బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతుంది. స్టోరీ డిమాండ్ చేయడం వల్ల ఎక్కువగా గ్రాఫిక్స్, వీఎఫ్ఎక్స్ వర్క్ అవసరం ఏర్పడింది. ఇరాన్ తో పాటు ఇతర దేశాల్లో టెక్నికల్ వర్క్ జరుగుతున్నది. అయితే ఇంకా పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి కాకపోవడం, హడావిడిగా చివరి నిమిషంలో విడుదల చేయడం ఎందుకనే ఉద్దేశంతో మేకర్స్ మరోసారి మూవీని వాయిదా వేసినట్టు తెలుస్తుంది. ఇంకా ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుంది అనే దానిపై క్లారిటీ లేదు. ఇక ఇదిలా ఉంటే ఈ సినిమా వీఎఫ్ఎక్స్ వర్క్ నెవర్ బిఫోర్ లెవెల్లో ఉంటుంది అని మేకర్స్ ప్రామిస్ చేశారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ బ్రో చిత్రం తర్వాత మళ్లీ సినిమా చేయలేదు. ఆయన సినిమాల కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. హరిహర వీరమల్లు చిత్రం జూన్‌లో విడుదల అవుతుందని ఆశగా ఎదురు చూసారు. కాని పలు కారణాల వలన వాయిదా పడుతూ వస్తుంది. హరిహర వీరమల్లు సినిమా ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం నిర్మాణ సారథ్యంలో రూపొందుతుంది. ఈ సినిమాకు ప్రముఖ దర్శకుడు క్రిష్ జాగర్లమూడితోపాటు జ్యోతికృష్ణ దర్శకత్వ పర్యవేక్షణ బాధ్యతలు నిర్వర్తించారు. ఈ సినిమా వాస్తవంగా జూన్ 12వ తేదీన రిలీజ్ కావాల్సి ఉన్నప్పటికీ పోస్ట్ ప్రొడక్షన్ పనులు, కొన్ని వీఎఫ్ఎక్స్ వర్కులు పూర్తి కానందున మూవీ వాయిదా పడింది. తాజా సమాచారం ప్రకారం హరిహర వీరమల్లులో మొత్తం 6000 విఎఫ్ఎక్స్ షాట్స్ ఉన్నాయట. అలాగే ప్రతీ షాట్ లో 10 లేయర్స్ ఉంటాయని, మొత్తం వర్క్ అంతా ఒకెత్తు అయితే ఒక్క క్లైమాక్స్ పోర్షన్ విఎఫ్ఎక్స్ వేరే లేవల్‌లో ఉంటుందట.దీనికోసమే మేకర్స్ ఏకంగా 25 కోట్లు వెచ్చించినట్టుగా తెలుస్తుంది. సినిమా అద్భుతంగా వచ్చేందుకు మేకర్స్ ఎక్కడా కూడా కాంప్రమైజ్ కాకుండా సినిమాని ఆడియెన్స్ కి మంచి ఎక్స్ పీరియన్స్ ఇచ్చేలా సిద్ధం చేస్తున్నారట. జూన్ 12న రిలీజ్ కావల్సిన ఈ చిత్రం వాయిదా పడడంతో జులై 4న రిలీజ్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.. అయితే ఆ రోజు విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' విడుదల కానున్నట్లు మేకర్స్ ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# సముద్రం సీన్ కోసం కష్టపడ్డాం

మెగా హీరో రామ్ చరణ్ నిర్మాణంలో, హీరో నిఖిల్ సిద్దార్థ్ నటిస్తున్న భారీ ప్రాజెక్ట్ 'ది ఇండియా హౌస్'. తాజాగా ఈ మూవీ చిత్రీకరణ సమయంలో ఓ అపశ్రుతి చోటుచేసుకుంది. ఈ ఘటన హైదరాబాద్ శంషాబాద్ సమీపంలో వేసిన భారీ సెట్‌లో బుధశారం రాత్రి జరిగింది. మూవీలో సముద్రపు సన్నివేశాల చిత్రీకరణ కొరకు ఏర్పాటు చేసిన భారీ వాటర్ ట్యాంక్ అకస్మాత్తుగా పగిలిపోయింది. దీంతో



ఒక్కసారిగా పెద్ద ఎత్తున నీరు సెట్‌లోకి దూసుకువచ్చింది. ఈ ఘటనలో పలువురు సినిమా సిబ్బందికి స్వల్ప గాయాలయ్యాయి.. దీంతో వారిని వెంటనే హాస్పటల్‌కి పంపించారు. అయితే, తాజాగా ఈ సంఘటన పై హీరో నిఖిల్ స్పందించాడు.. ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ అనుభూతిని ఇవ్వాలనే ప్రయత్నంలో, కొన్నిసార్లు రిస్కులు తప్పవు. అలాంటి ఓ క్లిష్టమైన షాట్ తీస్తుండగానే ఈ ప్రమాదం జరిగింది. కానీ మా టీమ్ సకాలంలో స్పందించడంతో పెను ప్రమాదం తప్పింది. దురదృష్టవశాత్తూ కొన్ని ఖరీదైన పరికరాలను కోల్పోయాం. కానీ దేవుడి దయ వల్ల ఎవరూ గాయలు మాత్రమే అయ్యాయి అందరం క్షేమంగా ఉన్నాం' అని తెలిపారు నిఖిల్.

# వెంకటేశ్, ఎన్టీఆర్‌లతో త్రివిక్రమ్ సినిమాలు

అధికారికంగా ప్రకటించిన నిర్మాత నాగవంశీ

ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ సినిమాలపై ప్రేక్షకుల్లో అంచనాలు ఎప్పుడు తారా స్థాయిలో ఉంటాయనే విషయం తెలిసిందే. కానీ గత కొద్ది రోజులుగా త్రివిక్రమ్ తదుపరి సినిమాల పై అనేక ఊహాగానాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో, ప్రొడ్యూసర్ నాగవంశీ వాటికి పూర్తి స్థాయిలో క్లారిటీ ఇచ్చారు. తాజాగా నాగవంశీ తన ట్విటర్ ద్వారా.. 'ఇట్స్ అఫీషియల్... త్రివిక్రమ్ తదుపరి రెండు సినిమాలు ఇప్పటికే లాక్ అయ్యాయి. వాటిలో ఒకటి వెంకటేష్ గారితో, మరొకటి జూనియర్ ఎన్టీఆర్‌తో. త్రివిక్రమ్ పేరుతో వేరే హీరోల గురించి వస్తున్న కథనాలు కేవలం ఊహాగానాలు మాత్రమే' అని పేర్కొన్నారు. ఈ ప్రకటనతో త్రివిక్రమ్ అభిమానుల్లో నెలకొన్న సందేహాలకు చెక్ పడింది. ప్రత్యేకంగా వెంకటేష్, ఎన్టీఆర్‌లతో ఆయన రూపొందించనున్న సినిమాలపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇద్దరూ పాన్ ఇండియా స్థాయిలో పాపులారిటీ కలిగిన స్టార్లు కావడం వల్ల, ఈ సినిమాల పై అటు ఇండస్ట్రీలోను, ఇటు ప్రేక్షకుల్లోను భారీ ఆసక్తి నెలకొంది.



# బేబీబంప్‌తో లావణ్య త్రిపాఠి

మెగా బ్రదర్ ముద్దుల తనయుడు వరుణ్ తేజ్‌ని వివాహం చేసుకొని మెగా కోడలిగా మారింది లావణ్య త్రిపాఠి. ఈ జంట కొన్నాళ్లు సీక్రెట్‌గా ప్రేమాయణం నడిపి ఆ తర్వాత పెద్దల సమక్షంలో నిశ్చితార్థం చేసుకొని అనంతరం పెళ్లి పీటలెక్కారు. తాజాగా వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి మాల్దీవులలో ఎంజాయ్ చేస్తున్నారు. ఇలా మాల్దీవులలో ఈ ఇద్దరు తమ వ్యక్తిగత జీవితాన్ని గడుపుతున్నారు. అయితే వారు ఇలా టూర్ కు వెళ్ళినట్లు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. మాల్దీవుల విహారయాత్ర నుండి ఒక పిక్‌ని లావణ్య త్రిపాఠి షేర్ చేసింది. మాల్దీవ్స్‌కి వెళ్లిన లావణ్య తన ఇన్‌స్టాలో భర్తతో కలిసి దిగిన పిక్ షేర్ చేయగా, ఇందులో లావణ్య బేబి బంప్‌తో కనిపిస్తుంది. ఇది చూసి నెటిజన్స్ క్యూట్ కామెంట్స్



చేస్తున్నారు. వెయిటింగ్ అంటూ ఆ పోస్ట్‌కి కామెంట్స్ పెడుతున్నారు. కాగా, 2023 నవంబర్‌లో ఇటలీలో జరిగిన ఒక విలాసవంతమైన డెస్టినేషన్ వివాహంలో వివాహం చేసుకున్నారు. ఈ జంట తరచుగా విహార యాత్రలకి వెళుతూ అందమైన క్షణాలను పంచుకుంటారు మరియు ఇప్పుడు లావణ్య పంచుకున్న పోస్ట్ మాత్ర వైరల్ అయింది. లావణ్య బేబి బంప్ పిక్ సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. లావణ్య కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే మెగా హీరో వరుణ్ తేజ్‌ను ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వివాహం తర్వాత సినిమా రంగానికి దూరమైన లావణ్య, ఇటీవల ఒక సినిమాతో రీఎంట్రీ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. అయితే, ఆ తర్వాత తాను గర్భవతి కావడంతో ఆ షూటింగ్ కూడా మధ్యలోనే ఆపేసి, ప్రస్తుతం ఇంట్లోనే ఉంటూ విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇటీవల లావణ్య తన పెంపుడు కుక్క మరణించడంతో తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఎంతో అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న తన పెంపుడు కుక్క మృతి చెందిన విషయాన్ని లావణ్య తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పంచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. తన పెంపుడు కుక్క మరణం లావణ్యని తీవ్ర భావోద్వేగానికి గురి చేసింది.




# బెంగాల్ ఫైల్స్ టీజర్ విడుదల

'ది కశ్మీర్ ఫైల్స్'తో 1990లలో జమ్మూకశ్మీర్‌లో చెలరేగిన తిరుగుబాటును కళ్లకు కట్టేలా చూపించిన దర్శకుడు వివేక్ అగ్నిహోత్రి. ఆయన రూపొందించిన తాజా చిత్రం 'ది బెంగాల్ ఫైల్స్'. మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్, పల్లవి జోషి, దర్శన్ కుమార్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఒకవేళ మిమ్మల్ని కశ్మీర్ కనుక బాధపెట్టి ఉంటే.. బెంగాల్ మిమ్మల్ని వెంటాడుతుందని టీమ్ పేర్కొంది. బెంగాల్‌లో ప్రజలు ఎదుర్కొన్న నాటి సమస్యలను దర్శకుడు ఈ సినిమాతో వెండితెరపైకి తీసుకువచ్చినట్లు అనిపిస్తోంది. టీజర్‌లోని సన్నివేశాలు, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ ప్రేక్షకుల హృదయాలను కదిలించేలా ఉన్నాయి. సెప్టెంబర్ 5న ఈ సినిమా విడుదల కానుంది.

## గోపీచంద్ పుట్టినరోజు..
# కొత్త మూవీ గ్లింప్స్ విడుదల

టాలీవుడ్ యాక్షన్ హీరో గోపీచంద్ ప్రస్తుతం ఓ విభిన్న కథతో రాబోతున్నాడు. ఈ సినిమా ఆయన కెరీర్‌లో 33వ ప్రాజెక్ట్ కావడంతో దీనిని 'గోపీచంద్ 33'గా ట్యాగ్ చేస్తున్నారు. 'ఘాజీ' వంటి చిత్రంతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు సంకల్ప్, ఇప్పుడు గోపిచంద్‌తో కలిసి ఈ స్పెషల్ కాన్సెప్ట్ ప్రాజెక్ట్‌ను అందిస్తున్నారు. ఇందులో భాగంగా జూన్12న గోపీచంద్ పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రం నుండి ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ వీడియో అభిమానుల్లో భారీ అంచనాలు రేకెత్తిస్తోంది. గ్లింప్స్‌లో గోపిచంద్ సరికొత్త గెటప్‌తో కనిపించడంతో పాటు సినిమాలో సాంకేతికతకు ప్రాధాన్యతను హైలైట్ చేశారు. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఇంట్రస్టింగ్ గా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా గోపీచంద్ లుక్ మొత్తం మార్చేశాడు. ఇక ఈ సినిమా ఒక స్పెషల్ మిషన్ నేపథ్యంతో సాగుతుందన్న టాక్ ఉంది. గోపిచంద్ ఇందులో ఓ కమాండో రోల్‌లో నటిస్తున్నారని సమాచారం. ఇంటర్నేషనల్ లెవెల్‌లో మిషన్స్, హై టెక్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఇందులో కీలకంగా ఉండబోతున్నాయి. సంకల్ప్ రెడ్డి ÷–టసైల్‌కు తగ్గట్టుగా ఈ సినిమా స్క్రీన్ ప్లే చాలా కొత్తగా ఉంటుందని ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ సాగుతోంది. మొత్తంగా చూస్తే ఈ మూవీ మొదటి గ్లింప్స్‌తోనే ప్రేక్షకులలో భారీ హైప్ క్రియేట్ చేసింది. గోపీచంద్ మరోసారి తన యాక్షన్ మేనరిజంతో థ్రిల్ కలిగించబోతున్నాడన్న నమ్మకాన్ని ఈ వీడియో కలిగించింది.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305**, Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**